www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -226 బుధవారం 19 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# నేడు పుట్టపర్తిలో

## పర్యటించనున్న సీఎం , ప్రధాని మోదీ

**పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు**

**కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ**

**రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి**



**నవంబర్18 ప్రజావినికిడి,**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునేడు(నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు. మిగతా 2లో...

## కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

### సిఎం రేవంత్ సమక్షంలో కుదిరిన అవగాహన

హైదరాబాద్ **నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ ఏర్పాటుకు కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ తో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంతో ప్రముఖ డిజిటల్ విశ్వవిద్యాలయంగా ఓపెన్ వర్సిటీ అభివృద్ధి చెందనున్నది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్యను అందించనున్నది. మిగతా 2లో...





# హిడ్మా ఎన్‌కౌంటర్

మావోయిస్టు అగ్రనేత

## ఆయన భార్యతో సహా ఆరుగురు మావోయిస్టులు హతం

**అతనిపై రూ. ఆరు కోట్ల రివార్డు.**

**ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఘటన**

అమరావతి **నవంబర్18 ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం భద్రతా బలగాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మోస్ట్‌వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు మద్వి హిడ్మా మృతి చెందాడు. ఆయన భార్యతో కలిపి ఆరుగు రు హతమయ్యారు. మృతి చెందిన హిడ్మా సెంట్రల్ కమిటీ సభ్యుడు కాగా, ఆయన భార్య మడకం రాజే అలియాస్ రాజక్క డివిజన్ కమిటీ మెంబర్‌గా కొనసా గుతున్నారు. మృతి చెందినవారిలో చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్, మల్లా, దేవే ఉన్నారు. నెలరోజులుగా భారీ కూంబింగ్ భద్రతా బలగాలు ఆపరేషన్ హిడ్మా పేరిట ప్రత్యేక





ఆపరేషన్ చేపట్టాయి. హిడ్మా కోసం గత నెలరోజులుగా భారీ కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం ఉదయం 6 గంటల నుంచి ఆ ప్రాంతం లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతున్నట్టు ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు. మిగతా 2లో...


## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

**ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్**

**విజయవాడ శివార్లలో మావోయిస్టుల స్థావరం గుర్తింపు**

**కేంద్ర, రాష్ట్ర బలగాల జాయింట్ ఆపరేషన్‌లో 27 మంది అరెస్ట్**

**వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నేతలు**



## జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

**అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం**

**కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన**




2లో.

# కేంద్రం సహకరించాలి

## ప్రాంతీయ అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి




**పట్టణాభివృద్ధి, ఫ్యూచర్ సిటీకి మద్దతు ఇవ్వాలి**

**గుజరాత్ తరహాలోనే తెలంగాణకు నిధులివ్వండి**

**మూసీ పునరుజ్జీవం, మెట్రో రైల్ విస్తరణకు అనుమతులివ్వండి**

**డిసెంబర్ 9న 'రైజింగ్ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్' ఆవిష్కరణ**

హైదరాబాద్**నవంబర్18 ప్రజావినికిడి,**
పట్టణాభివృద్ధికి కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కోరారు. భారత్ ఫ్యూచర్ సిటీకి మద్దతునివ్వాలన్నారు. గుజరాత్‌కు సహకరించినట్టుగానే తెలంగాణ రాష్ట్రానికి నిధులను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, మెట్రో రైల్ విస్తరణకు వెంటనే అనుమ తులివ్వాలని కేంద్రాన్ని కోరారు. మూడు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ దిశగా రాష్ట్రం మిగతా 2లో...

## వాట్సాప్‌లో మీసేవ పోర్టల్

**నేరుగా పొందేలా అవకాశం**

**ప్రారంభించిన తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు**



హైదరాబాద్,**నవంబర్18 ప్రజావినికిడి,** రాష్ట్రంలో మీ సేవ సేవలు అందుబాటులోకి వచ్చాక కుల, ఆదాయ వంటి ఇతరత్రా సర్టిఫికెట్స్ పొందడం ఈజీ అయిపోయింది. అయితే ఈ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో...

## సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరు

**ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో డిసెబర్‌లో ర్యాలీ**

**మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ భేటీలో నిర్ణయం**



న్యూఢిల్లీ,**నవంబర్18 ప్రజావినికిడి,** ఎస్ఐఆర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో డిసెంబర్ ప్రథమార్ధంలో ర్యాలీ నిర్వహించాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ పక్రియ ప్రస్తుతం కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు మిగతా 2లో...

# పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

## ఆదిలాబాద్ పత్తి మార్కెట్ సందర్శించిన కెటిఆర్

**21న జాతీయ రహదారుల దిగ్బంధం**

**పత్తి, సోయాబిన్ పంటలను వెంటనే కొనాలి**

ఆదిలాబాద్,**నవంబర్18 ప్రజావినికిడి,ం**
అన్నదాతలకు మద్దతుగా ఈ నెల 21న జాతీయ రహదారుల దిగ్బంధం నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ అన్నదాతలు భారీగా తరలి రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతాంగం ముఖ్యంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళన చేపడుతున్నామని అన్నారు. మిగతా 2లో...



# హిడ్మా ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై సమాచారం నేపథ్యంలో కూంబింగ్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రస్తుతం మావోయిస్టుల్లో ఉన్న మిగిలిన కీలక నేతల కోసం కూడా గాలిస్తున్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. ఘటనాస్థలి వద్ద అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్, డీఐజీ గోపీనాథ్ జెట్టి ఉన్నారు.

**హిడ్మా అలియాస్ సంతోష్ ఎవరు?**

ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పూర్వాటి గ్రామంలో జన్మించిన హిడ్మా 17 ఏండ్ల వయసులోనే మావోయిస్టు ఉద్యమం వైపు ఆకర్షితుడై పార్టీలో చేరాడు. మురియా తెగకు చెందిన ఆయనకు ఆంగ్లం, హిందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యం ఉంది. దండ కారణ్యంలో పార్టీ శ్రేణుల్ని ముందుండి నడిపించడంలో ఆరితేరాడు. భారీ దాడులకు వ్యూహ కర్తగా గుర్తింపు పొందాడు. బస్తర్ ప్రాంతంలో దళంలో కీలక సభ్యుడిగా మారాడు. చిన్నవయసులోనే మావో యిస్టు కేంద్ర కమిటీ సభ్యుడయ్యాడు. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరు సంపాదించుకున్నాడు. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ పనిచేశాడు.

**రూ.6 కోట్ల రివార్డు**

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగా చేసిన హిడ్మా రెండు దశాబ్దాల్లో జరిగిన మావోయిస్టు కీలకదాడులకు సూత్రధారిగా గుర్తింపు పొందాడు. దంతేవాడ, సుక్మా పరిధిలో 30కి పైగా భారీ దాడులకు ఈయనే నేతృత్వం వహించారు. వీటిని దృష్టిలో ఉంచుకుని పలు రాష్ట్ర ప్రభుత్వాలు హిడ్మా పై రూ.6 కోట్ల వరకు రివార్డు ప్రకటించాయి.



**ఛత్తీస్‌గఢ్‌లోనూ ఎదురుకాల్పులు**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలోనూ ఎదురుకాల్పులు జరిగాయి. మంగళ వారం ఉదయం ఎర్రబోరు ప్రాంతంలో మావోయిస్టులు %-% భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందాడు. ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

## విజయవాడలో మావోయిస్టుల కలకలం...

### ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

విజయవాడ నగర శివార్లలో మావోయిస్టుల కదలికలు తీవ్ర కలకలం రేపాయి. అత్యంత పకడ్బందీగా అందిన సమాచారంతో కేంద్ర, రాష్ట్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. కానూరు కొత్త ఆటోనగర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని షెల్టర్‌గా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో కేంద్ర బలగాలతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ దళాలు పాల్గొన్నాయి.

పోలీసు వర్గాల కథనం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ మావోయిస్టుల బృందం సుమారు పది రోజుల క్రితం విజయవాడకు చేరుకుంది. తాము కూలీ పనుల కోసం వచ్చామని స్థానికులను నమ్మించి, ఆటోనగర్‌లోని ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, వీరి కదలికలపై అనుమానం రావడంతో నిఘా వర్గాలు సమాచారం సేకరించాయి. దీని ఆధారంగా బలగాలు మంగళవారం తెల్లవారుజామున ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని మెరుపుదాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో 12 మంది మహిళలు, నలుగురు కీలక స్థాయి నేతలతో పాటు 11 మంది మిలీషియా సభ్యులు, సానుభూతిపరులను అరెస్ట్ చేసినట్లు అధికారులు ధృవీకరించారు.

విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు చోట్ల ఆయుధాలు, పేలుడు పదార్థాలతో కూడిన డంప్‌లను ఏర్పాటు చేసినట్లు కీలక సమాచారం లభించింది. దీంతో అప్రమత్తమైన బలగాలు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. డంప్‌లను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. మరోవైపు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది. దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు.

గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మావోయిస్టులు.. వ్యూహం మార్చి విజయవాడ వంటి కీలక నగరంలో స్థావరం ఏర్పాటు చేసుకోవడం భద్రతా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో ఉంటూ తమ కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలో భాగంగానే ఇక్కడికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అరెస్ట్ అయిన వారిని మరింత లోతుగా విచారించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# కేంద్రం సహకరించాలి

ముందుకు సాగుతున్నదనీ, అందులో భాగంగా డిసెంబర్ 9న రైజింగ్ తెలంగాణ విజన్ -2047 డాక్యు మెంట్' ఆవిష్కరించనున్నట్టు సీఎం తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రాంతీయ అర్బన్ డెవలప్‌మెంట్ సమావేశంలో సీఎం మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్రం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తేనే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 వేల ఎకరాలతో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్టు ఈ సందర్భంగా సీఎం వివరించారు. దేశంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్ల ఎకానమీ లక్ష్యంగా పని చేస్తున్నట్టు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో 10వ శాతం తెలంగాణ వాటా ఉండా లని చూస్తున్నట్టు తెలిపారు. మూడేండ్లలో ఎలక్ట్రిక్ బస్సులనే నడుపుతామన్నారు. అన్ని రాష్ట్రాలకు తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. అందుకు కేంద్ర సహకారం ఉండాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన



దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని తెలిపారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవం తమవుతుందని చెప్పారు. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర వాటా 10 శాతం ఉండాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. జీడీపీలో ప్రధానంగా ఐదు మెట్రో పాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబయి, బెంగ ళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకం గా ఉన్నాయనీ, కేంద్రం సహకరించకుంటే రాష్ట్రా లాభివృద్ధి కుంటుపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ గుజరాత్ మోడల్ రూపొందిం చుకున్నట్టే తాము తెలంగాణ మోడల్ తీసుకొచ్చా మని వివరించారు. ఆయన సబర్మతి నది ప్రక్షాళన చేపట్టినట్టే తాము మూసీ పునరుజ్జీవం చేయబోతున్నట్టు చెప్పారు. అభివృద్ధి కోసం కేంద్రాన్ని కోరుతామనీ, ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, గుజరాత్ మంత్రి కనుభారు మోహన్‌లాల్ దేశారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లో మీసేవ పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై పదే పదే మీ-సేవ కేంద్రాలకు వెళ్లే శ్రమ తగ్గించడానికి, మీ-సేవకు సంబంధించిన అన్ని సేవలను ఇకపై వాట్సాప్ ద్వారానే అందించనుంది. తెలంగాణలో ఇకపై వాట్సాప్‌లోనే మీ-సేవ సర్టిఫికెట్లు అందనున్నాయి. వాట్సాప్ మీసేవ సర్వీసులను(మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్) బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణలో మంత్రి శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. 38 ప్రభుత్వ విభాగాలకు చెందిన 580కి పైగా మీ సేవా సర్వీసులను వాట్సాప్ ద్వారా పొందే విధంగా ఏర్పాట్లు చేశారు. మెటా, మీ సేవ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. మీ సేవ సెంటర్స్ చుట్టూ తిరిగే పని లేకుండా సేవలను సులభతరం చేసింది తెలంగాణ ప్రభుత్వం.. వినియోగదాలు వాట్సాప్ లోనే సర్టిఫికెట్స్ పొందే అవకాశం కల్పించింది. మీ-సేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత దానికి సంబంధించిన తాజా అప్‌డేట్స్ అన్నీ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా దరఖాస్తు చేసిన సర్టిఫికెట్ ఆమోదం పొందితే ఆ సర్టిఫికెట్‌ను సైతం వాట్సాప్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. 8096958096 వాట్సాప్ నెంబర్ ద్వారా మీ సేవ సర్వీసెస్ ఉపయోగించుకోవచ్చు. ఇన్కమ్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డెత్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్, కమ్యూనిటీ / డేట్ ఆఫ్ బర్త్, పోలీస్ చలాన్, రెన్యువల్ ఆఫ్ రేషన్ షాప్స్, టెంపుల్ సర్వీసెస్, బిల్డింగ్ పర్మిషన్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ సేవలు ఇక వాట్సాప్ లోనే పొందొచ్చు. త్వరలోనే మరిన్ని వాట్సాప్ సర్వీసులను ప్రారంభించనున్నది ప్రభుత్వం.. వాట్సాప్ లో 580 ప్రభుత్వ సర్వీసెస్ ను అందించడానికి ప్రభుత్వ ప్రణాళికలు చేస్తోంది.

# 20న నితీశ్ ప్రమాణస్వీకారం

## సీఎం చంద్రబాబుకు ఆహ్వానం

అమరావతి,**నవంబర్18 (జర్నలిస్ట్ వార్త):**బిహార్ రాజధాని పాట్నాలో జరిగే సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు.బిహార్ ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ మరోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అందుకు ముహూర్తం ఖరారు అయింది. సీఎం నితీశ్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆహ్వానం అందింది. నవంబర్ 20వ తేదీన వీరు బిహార్ వెళ్లనున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే తరఫున ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆ రాష్ట్ర పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంబంధించిన వివరాలను బిహార్‌లోని పారిశ్రామికవేత్తలకు మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా వివరించారు. 243 అసెంబ్లీ స్థానాలు ఉన్న బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా.. నవంబర్ 6, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల ఫలితాలను నవంబర్ 14వ తేదీన లెక్కించారు.

### సర్,ఓట్ చోరీకి వ్యతిరేకంగా

# కాంగ్రెస్ పోరు

(మొదటి పేజీ తరువాయి)

జరిగినా దానిని వెంటనే పార్టీ నేతలు సవాలు చేయాలని కాంగ్రెస్ కోరింది. మంగళవారంనాడిక్కడ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో 12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పార్టీ నేతలు, వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం, ఎస్ఐఆర్ పూర్తి భిన్నమైన స్వభావం కలిగి ఉందని, గతంలో ఈ పక్రియ చేపట్టినప్పుడు తీసుకున్న సమయంతో పోల్చుకుంటే చాలా తక్కువ వ్యవధిలో పూర్తిచేయాలనే ఆరాటమే కనిపిస్తోందని మెజారిటీ నేతలు సమావేశంలో అభిప్రాయపడ్డారు. తగినంత మంది బూత్ స్థాయి ఏజెంట్లను ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చినట్టు రాష్ట్రాల నేతలు పార్టీ అధిష్ఠానానికి వివరించారు. దీనిపై కేంద్ర నాయకులు స్పందిస్తూ, ముసాయిదా జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా ఎవరినైనా తొలగించినా, బోగస్ ఓటర్లను చేర్చినా వెంటనే అభ్యంతరాలు లేవనెత్తాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశర చేసింది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలను నమోదు చేయకపోవడం వల్లే ఓటర్ల జాబితా సరిగానే ఉందని, పార్టీలు ఎలాంటి అభ్యంతరాలు చెప్పలేదని ఎన్నికల కమిషన్ ప్రకటించుకున్నట్టు పేర్కొంది. బిహార్ తరహాలో కాకుండా ఈసారి ముసాయిదా జాబితాలో ఎలాంటి అవకతవకలు కనిపించినా లీగల్ టీమ్‌ల సాయంతో అభ్యంతరాలు తెలియజేయాలని, ÷నైల్ లిస్ట్ తర్వాత కూడా అప్పీల్స్ చేయాలని పార్టీ కేంద్ర నాయకులు సూచనలు చేశారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌పై మానిటర్ చేసే మెకానిజం ఉన్నా చిన్న పార్టీలకు ఆ అవకాశం లేకపోవడాన్ని ప్రశ్నించారు. ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ఈసీపై ఉందని, దాన్ని పార్టీల మీద నెట్టేయకూడదని అన్నారు. బీజేపీ షాడోలో ఈసీ పనిచేయరాదని, ఓట్ల చోరీకి ఎస్ఐఆర్ పక్రియను ఆయుధంగా చేసుకోరాదని ఖర్గే అన్నారు.

# నేడు పుట్టపర్తిలో

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు.ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది.పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

# జల్ సంచయ్ జన్ భాగీదారీ అవార్డులు

## అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రం

## కేంద్ర జలశక్తి శాఖ ప్రకటన

న్యూఢిల్లీ**నవంబర్18 ప్రజావినికిడి, :**జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. కేంద్ర జలశక్తి శాఖ ప్రకటించిన ఆరో జాతీయ జల అవార్డులు- 2024లో జాతీయ స్థాయిలో తెలంగాణ తొలి ర్యాంకును సాధించింది. కేంద్ర ప్రభుత్వం- 2024లో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 5,20,362 పనులని పూర్తిచేసింది. జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రాలకు భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం పురస్కారాలు ప్రదానం చేశారు. జల్ సంచయ్ జన్ భాగీదారీని ఉత్తమంగా అమలు చేసిన రాష్ట్రాలు, జిల్లాలు, స్థానిక సంస్థలకు కేందప్రభుత్వం 100 అవార్డులను ప్రకటించింది. ఇందులో మూడు రాష్ట్రాలు, 67 జిల్లాలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లు, ఒక పట్టణ స్థానిక సంస్థ, రెండు భాగస్వామ్య మంత్రిత్వ శాఖలు/విభాగాలు, రెండు పరిశ్రమలు, మూడు ఎన్‌జీఓలు, ఇద్దరు దాతలు, 14 మంది నోడల్ అధికారులు ఉన్నారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం కింద.. రాష్ట్రాలను ఐదు జోన్లుగా విభజించారు. ప్రతి ఒక్కరూ కనీసం 10 వేల కృత్రిమ రీఛార్జి, స్టోరేజ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశిరచారు. ఇందులో రూఫ్‌టాప్ వాన నీటి సంరక్షణ, చెరువులు, కుంటలు, బావుల పునరుద్ధరణ కార్యక్రమాలను చేర్చారు. మంచి పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మున్సిపల్ కార్పొరేషన్లను మూడు కేటగిరీలుగా విభజించి అవార్డులు ప్రకటించారు. మొదటి కేటగిరీలో ఎంపికైన వాటికి రూ.2 కోట్లు, రెండో కేటగిరీలో కోటి రూపాయలు, మూడో కేటగిరీలో రూ.25 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. జిల్లాల విభాగంలో కేటగిరీ-1 కింద దక్షిణ జోన్ నుంచి మూడు జిల్లాలను ఎంపిక చేయగా.. ఆ మూడింటినీ తెలంగాణ రాష్ట్రం కైవసం చేసుకుంది. ఒక్కో జిల్లాకు రూ.2 కోట్ల చొప్పున మొత్తం రూ.6 కోట్ల నగదు బహుమతి అందజేసింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు ఈ నగదు బహుమతిని సాధించాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఏరియాలో జల సంరక్షణ చర్యలు చేపట్టినందుకు.. హైదరాబాద్ మెట్రో కార్పొరేషన్ నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. రూ.2 కోట్ల నగదు బహుమతిని సొంతం చేసుకొంది. ఈ విభాగంలో కేటగిరీ-2లో వరంగల్, నిర్మల్, జనగామ, జిల్లాలు దక్షిణ జోన్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచి రూ.కోటి చొప్పున బహుమతి గెలుచుకున్నాయి.

కేటగిరీ-3లో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 1, 3 ర్యాంకుల్లో నిలిచి.. రూ.25 లక్షల చొప్పున నగదు బహుమతి సొంతం చేసుకున్నాయి. ఆదిలాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాలకు నోడల్ అధికారిగా వ్యవహరించిన కేంద్ర జల సంఘానికి చెందిన ఎ.సతీశ్‌కు కూడా అవార్డు దక్కింది.

# కామన్‌వెల్త్ లర్నింగ్‌తో ఓపెన్ వర్సిటీ ఒప్పందం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచడంతో పాటు వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్ గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ మేరకు దాని సిఇవో అధ్యక్షుడు పీటర్ స్కాట్ కు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు పీటర్ స్కాట్, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, వైస్ చాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు అండగా ప్రభుత్వం నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో కేటీఆర్ పార్టీ సీనియర్ నేతలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఆదిలాబాద్ పట్టణంలోని మార్కెట్ యార్డులో పత్తి, సోయా రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కేటీఆర్‌కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతన్నలకు ఇచ్చిన హామీలన్నింటిని పక్కన పెట్టిందని, కనీసం పండిన పంటలను అమ్ముకోవడంలో కూడా సహకారం అందించడం లేదని తెలిపారు. రైతన్నల సమస్యల పరిష్కారానికి పోరాటాలు మాత్రమే మార్గం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకువచ్చేందుకు అన్ని రకాల పోరాటాలను చేసేందుకు మా పార్టీ సంసిద్ధంగా ఉన్నది. పార్టీ రైతన్నలకు అండగా ఉంటుంది. మొన్న ఆత్మహత్య చేసుకున్న హడావు దీపక్ కుటుంబానికి పార్టీ తరపున కొంత ఆర్థిక సహాయం చేస్తాం. వెంటనే ప్రభుత్వం పంటల కొనుగోలు కోసం ఫింగర్పిం÷-రట్ల నిబంధన, కేవలం 12 శాతం తేమ ఉండాలన్న నిబంధన, ఎకరానికి ఏడు క్వింటాల మాత్రమే కొంటామన్న నిబంధన ఇవన్నీటిని వెంటనే ఎత్తివేయాలి. కిసాన్ కపాస్ యాప్ సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రైతులతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదు అని అంటే ఎందుకు ఈ రోజు అదిలాబాద్ మార్కెట్ యార్డ్‌ని బంద్ పెట్టారు. మార్కెట్ యార్డులో రైతన్నలను కలుస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డంకులు కల్పించింది. చరిత్రలో ఎప్పుడు లేనంత దారుణంగా పత్తి కొనుగోలు సోయా రైతుల పరిస్థితి మారింది. కిసాన్ కపాస్ మొబైల్ అప్లికేషన్ అని తీసుకువచ్చి దాని ద్వారానే పంటలు కొంటాం అంటున్నారు. మరి కనీసం ఫోన్లు లేని రైతన్నల పరిస్థితి ఏమిటి? ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ నెట్‌వర్క్ కనెక్టివిటీ అన్నిచోట్ల ఉండదు. మరి ఇలాంటి సందర్భంలో రైతన్నల పరిస్థితి ఏమిటో చెప్పాలి అని కేటీఆర్ అడిగారు. రాష్ట్రంలో భారీగా అకాల వర్షాలు పడినందు వలన పత్తి తేమశాతం ఎక్కువగా ఉన్నది. చలి కూడా గతంలో కంటే ఎక్కువగా ఉన్నది అందుకే పత్తిలో తేమశాతం ఉన్నది. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి 20 నుంచి 22 శాతం తేమ ఉన్న పంటను కూడా కొనిపించాము. కానీ ఇప్పుడు కేవలం 12 శాతం తేమ ఉంటే కూడా కొనుగోలు చేయము అని చేతులు ఎత్తేసింది. రైతులు పంటలు అమ్ముకోలేక ఆత్మహత్యలు చేసుకుంటే కూడా పట్టించుకునే వారు లేరు కనీసం అడిగే వారు కూడా లేరు. కనీసం ఇప్పటిదాకా లక్ష క్వింటాళ్ల పంట కూడా కొనలేదు. ప్రైవేట్ వాళ్లతో ప్రభుత్వం కుమ్మక్కై రైతుల పంటను దోచుకుంటున్నది అని అనిపిస్తున్నది. లేకుంటే రైతన్నలకు ఎన్ని సమస్యలు వచ్చిన స్పందించకుండా ఉండదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కనీస మద్దతు ధర రూ. 8,100 రైతుకు దక్కాల్సింది కానీ ఐదారు వేలు కూడా దక్కడం లేదు. సోయాబీన్ అమ్మకానికి సంబంధించి ఫింగర్ ప్రింట్ కావాలని చెప్పి ఒక నిబంధన పెట్టి అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు. సొంత తల్లిదండ్రుల పేరు మీద ఉన్న పంటలు బిడ్డలు అమ్మాలంటే కూడా కొనుగోలు చేయడం లేదు. పత్తి పంట ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొంటామనే ఒక అర్థరహితమైన నిబంధన పెట్టారు.

## వాజేడు ఉన్నత పాఠశాలలో నషా ముక్తా భారత్







**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్19,** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో 5 వ "నషా ముక్తా భారత్" అభియాన్ సందర్భంగా మాదక ద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ, కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు, స్థానిక అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లతీఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని,సమాజానికి హాని కలిగించే డ్రగ్స్ వ్యక్తులకు,కుటుంబాలకు,సమాజానికి దేశానికి తీవ్రమైన హాని కలిగిస్తాయని,కల్తీ కల్లు,గంజాయి, అల్ప్రాజోలం డైజోఫాం లాంటి డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ప్రాణ హాని కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, చల్లగురుగుల మల్లయ్య,ఎ.వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవికుమార్,బొగ్గం కుమార్ బాబు,తెల్లం రాజ్యలక్ష్మి,షిండే రాజేష్,కోకిల శ్రీరంగం, జర్పుల వస్య,స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పొగమంచు ప్రయాణం ప్రమాదం

### పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్



**ప్రజావినికిడి,(వాజేడు):నవంబర్19,** రోడ్లపై తరుచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ వారు కొన్ని చూచనలు చేసారు.చలికాలం లో ఉదయం పూట దట్టమైన పొగమంచు కారణంగా దారి సరిగా కనబడక మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున ప్రజలు తమ తమ ప్రయాణాలను పొగ మంచు తొలగిపోయే వరకు వాయిదా వేసుకుని సురక్షితమైన గమ్యాన్ని చేరుకోవాలని వారు కోరుకుంటున్నారు ప్రయాణించేటప్పుడు తగిన సూచనలు తీసుకుంటూ వాహనం యొక్క హెడ్ లైట్ పార్కింగ్ లైట్ ఇండికేటర్స్ మొదలగునవి వెలిగించుకుంటూ నెమ్మదిగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని వాహనదారులు తమ వాహనాలను రోడ్లపై నిలపడం వంటివి చెయ్యకూడదు అని రైతులు వరి ధాన్యం రోడ్లపై ఆరబోయడం వంటివి చేయరాదని వీటి వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి తగిన సూచనలు పాటించాలని పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ప్రయాణికులకు తెలియజేసారు.

## రాళ్లగూడ లో వైన్ షాపులు వద్దూ...

### మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్..
### మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్..




**ప్రజావినికిడి, (శంషాబాద్):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ బ్రిడ్జి దగ్గర లో నూతనంగా వైన్ షాపు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.అందుకు రాళ్లగూడలోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆద్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.బారీగా ట్రాఫిక్ మొరాయించి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పోలీసులు కల్పించుకుని ట్రాఫిక్ సరిచేసి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి నూతన నిర్మిత షాపుకి నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా బండి గోపాల్ యాదవ్ మేకల వెంకటేష్ లు మాట్లాడుతూ,రాళ్లగూడలో వైన్ షాప్ పెట్టకుండా ఎంతైనా తెగించి పోరాడుతూనే ఉంటామని అన్నారు.

## దేవేందర్ రాజన్న జన్మదిన వేడుకలు..



**ప్రజావినికిడి,(పటాన్చెరు):** పటాన్చెరువు పట్టణం ఇంద్రేశం గ్రామంలోని మదర్ మేరీ వృద్ధాశ్రమంలో ఎం.డి. ఆర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవేందర్ రాజన్న జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎం.డి. ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ స్వయంగా వృద్ధులకు అన్నం వడ్డించి,వారి ఆరోగ్యం,అవసరాల గురించి తెలుసుకుంటూ వారితో కాసేపు హృదయపూర్వకంగా మాట్లాడారు.ప్రతి సంవత్సరం దేవేందర్ రాజన్న పుట్టినరోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఒక సాంప్రదాయంగా కొనసాగుతోందని పృథ్వీరాజ్ తెలిపారు. రాజన్న సేవా భావం తమకు ఎల్లప్పుడూ, ప్రేరణగా నిలుస్తుందని, వృద్ధుల ఆశీర్వాదాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ఎం.డి. ఆర్ బృందం కట్టుబడి ఉందని అన్నారు.మన సమాజంలో వృద్ధులు ప్రేమకు,గౌరవానికి అర్హులు.వారితో గడిపిన ప్రతి క్షణం మనస్సుకు ప్రశాంతతను నింపుతుంది.

# హైదరాబాద్‌లో ఘనంగా

# కళా కార్ తెలుగు టీవీ అవార్డ్స్- 2025

### -పండిత్ జవహర్ నెహ్రూ అవార్డు అందుకున్న కొరియో గ్రాఫర్ అన్వర్




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హైదరాబాద్ మరోసారి కళా సాంస్కృతిక మహోత్సవానికి వేదికైంది.పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా నిర్వహించిన కళా కార్ తెలుగు టీవీ అవార్డ్స్-2025' కార్యక్రమం ఆదివారం ఘనంగా, వైభవోపేతంగా జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా కళారంగంలో ప్రతిభ చాటిన వారికి,యువ నేటి తరం కళాకారులకు ఈ సందర్భంగా అవార్డులు అందజేశారు.నాట్యరంగంలో తనదైన ముద్ర వేసిన కొరియోగ్రాఫర్ అన్వర్‌కు'ఉత్తమ కొరియోగ్రాఫర్'అవార్డు లభించింది.విభిన్న నృత్య శైలులను అద్భుతంగా మలిచి ప్రేక్షకులను ఆకట్టుకున్న అన్వర్ ప్రతిభను వేదికపై అందరూ కొనియాడారు.అవార్డు అందుకున్న అన్వర్ భావోద్వేగంతో మాట్లాడుతూ,ఈ గుర్తింపు నాపై మరింత బాధ్యతను మోపింది. నన్ను ప్రోత్సహించిన గురువులకు,నా టీమ్‌కు,ప్రేమతో చప్పట్లు కొట్టి ముందుకు నడిపించే ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.రానున్న రోజుల్లో మరింత మెలికలు తిరిగిన నాట్య రూపకాలను అందించేందుకు కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు.అదే వేదికపై జీ తెలుగు ఛానెల్ డాన్స్ కాంటెస్ట్‌లో అదరగొట్టిన చిన్నారులు సోహన్,అన్విక, ప్రణీత్‌లకు ప్రత్యేక అవార్డులు లభించాయి.చిన్న వయసులోనే అద్భుత సమన్వయం,శ్రద్ధ, నైపుణ్యం ప్రదర్శించిన ఈ ముద్దు నర్తకులను నిర్వాహకులు ప్రశంసా వర్షం కురిపించారు.ఈకార్యక్రమానికి హాజరైన టెలివిజన్ ప్రముఖులు మాట్లాడుతూ,కళాకారుల కష్టానికి గుర్తింపు లభించడం ఎంతో ఆనందదాయకం. యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి వేదికలు అవసరమని అభిప్రాయపడ్డారు.అవార్డు గ్రహీతలంతా ఒక్కటే అన్నారు.మన తెలుగు కళలకు ఇంతటి గౌరవం దక్కడం గర్వకారణం. ఇక ముందు మరింత కృషి చేసి రంగాన్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తామని ధీమా కనబరిచారు.కళా సాంస్కృతిక రంగాలకు నూతన ఊపిరి పోసిన ఈ వేడుక హైదరాబాద్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో

# మారక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ..





### పాల్గొన్న హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డివిజన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు లో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో మారక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ఆరోగ్య సిబ్బంది ప్రజల చేత జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

**ప్రతిజ్ఞ:** నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ,నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండటానికి కృషి చేస్తానని,డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు అలాగే అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని,నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను.

**జై భారత్ ! జై హింద్ !:**ఈ కార్యక్రమంలో చించోడు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి,ఎంఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ,స్టాఫ్ నర్సులు సువర్ణ , పకీరమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్,ఏఎన్ఎంలు ఇస్తేర్ రాణి,విజయలక్ష్మి,మరియు ఆశలు,ఆఫీస్ సిబ్బంది శ్రీనివాసులు,మణెమ్మ,ఆసుపత్రికి వచ్చినా ప్రజలు పాల్గొన్నారు.

### నాగోల్ డివిజన్ లో పలు సమస్యలపైస్థానిక కార్పొరేటర్

# కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** నాగోల్ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలించేందుకు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్ తో కలిసి మంగళవారంరోజు విస్తృత పర్యటన నిర్వహించిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ కాలనీ వారితో మాట్లాడి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.

కార్పొరేటర్ ముఖ్య సమస్యలను ప్రస్తావిస్తూ మాట్లాడుతూ, సాయినగర్ నుండి ఆర్ టి ఓ ఆఫీస్ వరకు మరియు బండ్లగూడ నుండి శ్రావణి శ్రీ ఎన్క్లేవ్ వరకు స్టామ్ వాటర్ పైప్ లైన్ పనులు పూర్తి అయ్యి నెలలు గడుస్తున్నా, పై భాగంలో సీసీ రోడ్డులు వేయకపోవడం వల్ల ప్రతిరోజూ వాహనదారులు, కాలనీ వాసులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ నిర్లక్ష్యం ప్రజల జీవితాలకు ముప్పుగా మారిందని పేర్కొంటూ, వెంటనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

జైపూరి కాలనీ చౌరస్తా నుంచి రాజ్యలక్ష్మి కాలనీ వరకు ఏర్పాటు చేసిన స్టామ్ వాటర్ డ్రెయిన్ లైన్స్ పూర్తయ్యి దాదాపు 6 నెలలు గడిచినా,రోడ్డు లెవెలింగ్, సీసీ రోడ్డు పనులు నిలిచిపోవడం వల్ల ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. తాత్కాలికంగా కూడా రోడ్లు మార్చకుండా వదిలేయడం వల్ల ప్రజలు ప్రతి రోజూ ప్రమాదాలు, అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగోల్ డివిజన్ పరిధిలోని ఇతర కాలనీల్లోనూ ఇదే పరిస్థితి ఎదురవుతోందని హెచ్చరించారు.స్టామ్ వాటర్ డ్రెయిన్ / పైప్ లైన్ పనులు పూర్తి చేసి నెలల తరబడి ఇలా రోడ్లు అలాగే వదిలేయడం అభివృద్ధి పనులపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ఎలాంటి ఆలస్యం లేకుండా పెండింగ్‌లో ఉన్న అన్ని సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పలు ప్రాంతాల్లో నడక పర్యటన చేసి స్థానికులతో మాట్లాడారు. సమస్యలను నేరుగా వినిపించిన కాలనీ నివాసితులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మొత్తం విషయాలపై స్పందించిన జిహెచ్ఎంసిజోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఏఎస్,

"పెండింగ్‌లో ఉన్న అన్ని రోడ్డు పనులను ప్రాధాన్యతగా తీసుకొని అత్యవసరంగా పూర్తి చేస్తాము.కాలనీ వాసులకు ఇబ్బంది లేకుండా తక్షణ చర్యలు తీసుకుంటాముఅని హామీ ఇచ్చారు.

జోనల్ కమిషనఆర్ లోనే అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

పర్యటనలో ఈ అరరమేష్ బాబు,డీ ఈ కనకయ్య,డీ.ఈ నీలిమ,ఏ ఈదీపక్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితర ఇంజనీరింగ్ విభాగాధికారులు పాల్గొన్నారు.

## శేర్లింగంపల్లి స్టేట్మెంట్లో సూరవరం సుధాకర్ రెడ్డి బాలల.. గ్రంథాలయం ప్రారంభం..

**ప్రజావినికిడి,(శేర్లింగంపల్లి):**
భారత జాతీయ మహిళా సమైక్య శేర్లింగంపల్లి కార్యదర్శి వరలక్ష్మి సలహా మేరకు,అధ్యక్షురాలు సురేఖ మంగళవారం రోజు శేర్లింగంపల్లి లోని మక్త,హెచ్ఎంటి కాలనీ మహిళా కార్యదర్శి సురేఖ,ప్రభుత్వ పాఠశాల లో వెళ్లడం జరిగింది చండ రాజేశ్వరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల గ్రంథాలయం ప్రారంభం అట్లాగే ఐదో తరగతి పిల్లల నుండి పదవ తరగతి పిల్లలకు ఆటపాటల పోటీలు ఉన్నాయి కనుక 19వ తారీకు ఉదయం 10 గంటలకు నేటి బాల్యం భావ్య ప్రపంచానికి సంబంధం లేకుండా పూర్తిగా పాఠశాలలలో గడపడం



ఏమైనా టైం ఉంటే సెల్ఫోన్లకు పరిమితం కావడం పుస్తకాలు చదవడం ఆటలు పాటలు తగ్గిపోతున్నాయి వారిని ప్రోత్సహించాలని చిన్న పిల్లలు చదువు పట్ల ఆట పోటీలలో పాల్గొనాలని నూతనంగా ఏర్పాటు చేసిన సిఆర్ ఫౌండేషన్ లో బాలల గ్రంథాలయం



సందర్భంగా ఏర్పాటుచేసిన ఆటో పోటీలలో పాల్గొనాలని మహిళా సమాఖ్యగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో వెళ్లి అక్కడ టీచర్లకు పిల్లలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సుశీల రాణి రమ వెళ్లి మాట్లాడడం జరిగింది.

# ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు..

### పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, -అసైన్మెంట్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు..

**భవిష్యత్తు అవసరాల కోసమే పరిరక్షణ.. -భూముల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
అమీన్పూర్ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం ప్రభుత్వ భూములు,అసైన్మెంట్ భూములు కబ్జాలకు గురికాకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.భూముల పరిరక్షణకు ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఇటీవల అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట రెయిన్బో మెడోస్ కాలనీలో ప్రభుత్వ భూమి వివాదంపై ఎమ్మార్వో వెంకటేశం,మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ కృష్ణ లతో కలిసి ఆయన మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు.ఈ సందర్భంగా కాలనీవాసులు, రెవెన్యూ అధికారులు, గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు,పుర ప్రముఖులు, డెవలపర్స్ తో ఆయన సమావేశం



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంతింటి కలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యంతో ఇళ్లను కొలుగోలు చేసిన కాలనీ వాసులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు.అందరి సమక్షంలో మరోమారు జాయింట్ సర్వే నిర్వహించి పూర్తి న్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామస్థాయి నుండి ప్రభుత్వ భూములు,అసైన్మెంట్ భూముల వివరాలను సేకరించి.. కబ్జాలకు గురికాకుండా పూర్తిస్థాయి రక్షణ ఏర్పాట్లు చేయబోతున్నట్లు తెలిపారు.గేటెడ్ కమ్యూనిటీలు, కాలనీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ పార్కులు, రహదారులను కబ్జా చేసి..డబుల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ కొనుగోలుదారులను మోసం చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు.గజం భూమి కబ్జాకు గురైన కబ్జాదారులు జైలు ఊచలు లెక్క పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.కొన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ విద్యాసంస్థలు నెలకొల్పడానికి ప్రభుత్వ భూములు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లు,విద్యాసంస్థలు, సబ్ స్టేషన్లు, గోదాములు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను వినియోగించ బోతున్నట్లు తెలిపారు.

# రోజువారి కూలీలకు అండగా ఆనంద్ కృష్ణారెడ్డి

**ప్రజావినికిడి,(బొల్లారం):**
బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో వెంకట రెడ్డి నగర్ కాలనీకి చెందిన లింగం (వయస్సు 26 సంవత్సరాలు), రవి (వయస్సు 30 సంవత్సరాలు) నెల రోజుల క్రితం వాహనంపై వెళ్తుండగా కారు ఢీకొట్టడంతో వారికి కాళ్ళు ఫ్యాక్చర్ అయ్యాయి (కాళ్ళు విరిగాయి).రోజువారీ కూలీకి వెళితే గాని పొట్ట గడవని పేద కుటుంబానికి చెందిన వీరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ఈ చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు ఖర్చయింది.లింగం తల్లి, బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు, బీజేపీ నాయకులు ఆనంద్



కృష్ణారెడ్డి దగ్గరకు వచ్చి, "మా ఇద్దరు పిల్లలకు ఈ విధంగా జరిగింది, బాబు ఏదైనా సహాయం చేయమని" కోరగా......వెంటనే ఆనంద్ కృష్ణారెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి, ఆ ఇద్దరినీ చూసి చలించి,




"ప్రభుత్వంతో మాట్లాడి ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి డబ్బులు లమంజూరు చేయించే బాధ్యత నాది" అని చెప్పి వారికి హామీ ఇచ్చారు.

### చిన్న కంజర్ల గ్రామానికి గొల్ల లక్ష్మీనారాయణ కు చెందిన

# మూడు బర్లు విద్యుత్ లైన్ తెగపడి మృత్యువాత......

**-విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే బర్లు మృతి చెందాయని లక్ష్మీనారాయణ ఆవేదన**

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కంజర్ల గ్రామంలో గొల్ల లక్ష్మీనారాయణ మూడు బార్లు మేతకు వేయడానికి చిన్న కన్జర్ల అందూర్ మధ్య మేతవేయడానికి వెళుతుండగా విద్యుత్ స్తంభాల ఎల్ టి లైన్



తెగపడి మూడు బార్లు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ఒక్కొక్క బర్రె ఖరీదు సుమారు 1,50,000 ఉంటుందని గొల్ల లక్ష్మీనారాయణ వ్యక్తం చేయడం జరిగింది విద్యుత్ తెగపడి ఈ బర్రె జీవన ఆధారం కాబట్టి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ యొక్క ప్రమాదం జరిగిందని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశాడు దీనిపై ప్రభుత్వ విద్యుత్ అధికారులు స్పందించి లక్ష్మీనారాయణకు న్యాయం చేయాలని ఆయన గ్రామస్తులతో విన్నవించుకున్నాడు.



# తెలంగాణ మహిళలకు కోటి చీరలు పంపిణీ

**నేటి నుంచి రెండు విడతలుగా కార్యక్రమం**
**నెక్లెస్ రోడ్డు ఇందిరా విగ్రహం వద్ద సిఎం ప్రారంభం**
**అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్**

హైదరాబాద్,**నవంబర్18 ప్రజావినికిడి,**
తెలంగాణలోని మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అయ్యింది. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ప్రారంభించనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం కోటి మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తోందని చెప్పారు. సమాజంలో మహిళల గౌరవం, ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం ఇదని వెల్లడించారు. బుధవారం నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడతగా, మార్చి 1 నుంచి 8 వరకు రెండో విడతగా పట్టణాల్లో చీరల పంపిణీ జరగనుంది. మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇది అని మంత్రి పేర్కొన్నారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ చీరలకు సంబంధించి మంత్రి సీతక్కతో పాటు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం సమీక్షించారు. అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరను అందించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ కోసం చీరలను పూర్తిగా సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా చీరల పంపిణీని రెండు దశల్లో చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. తొలిదశలో ఇందిరా గాంధీ జయంతి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. రెండవ దశలో పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు చీరల పంపిణీ పూర్తి చేయాలన్నారు.

## శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ (భిక్ష) కార్యక్రమం ఈరోజు ఘనంగా జరిగింది.తొలి అన్న ప్రసాద వితరణ దాతగా వీరన్నపేట వాస్తవ్యుల గిరమోని జ్యోతిసుదర్శన్ దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమం లో బాతుక లక్ష్మయ్య గౌడ్ స్వామి, శేఖర్ స్వామి,నిరంజన్ స్వామి,అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,కార్యదర్శి రేటికల్ నందీశ్వర్ స్వామి,కోశాధికారి దాస కృష్ణయ్య, మల్చలం మురళి,శ్రీనాథ్ స్వామి, ఈనాడు రాజేష్,శివ,యుగంధర్ టాప్సన్ వెంకటేష్,శివ మారుతీ గుడి సన్నిధానం స్వాములు ఆర్ ఎన్ రాజు స్వామి, వెంకటేష్ స్వామి,రాజేష్ స్వామి, రవి గౌడ్ స్వామి,రాజేంద్ర ప్రసాద్ స్వామి,పవన్ స్వామి,శరత్ స్వామి,గోలేపు రాఘవేందర్, రాకేష్,పాల్గొన్నారు.ముఖ్య సేవకులుగా గాంధీ నగర్ కాలనీకి చెందిన కోటిలింగం స్వామి,ఆర్కే రమేశ్,మిర్యానం ప్రదీప్,శ్రీకాంత్,శ్రీ చరణ్,సాయి రేవంత్,నవీన్,జ్ఞానేశ్వర్,భక్తులు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సౌదీలో రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ వాసులు చనిపోవడం బాధాకరం

**రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి పై మీద..**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**17వ తేదీ సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీయులు చనిపోవడం బాధాకరం 9వ తేదీ రోజు బయలుదేరి 7 రోజులు మక్కా యాత్రను పూర్తి చేసుకొని మదీనాకు బయలుదేరుతుండగా డీజిల్ ట్యాంకర్ ను బస్సు ఢీకొనడం వల్ల ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది హైదరాబాదులో విషాదఛాయలు ఈ ఘటనలో మరణించిన వారికి సంతాపం వారి ఆత్మకు శాంతి చేకూరాలని అట్లాగే వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి వారి కుటుంబాలను ఆదుకోవాలని అట్లాగే విద్యానగర్ కాసి నసీరుద్దీన్ ఓకే కుటుంబానికి చెందిన 18 మంది చనిపోవడం చాలా బాధాకరం హైదరాబాద్ నుండి వారి కుటుంబ సభ్యులను తీసుకెళ్లే కార్యక్రమం ప్రభుత్వం త్వరగా చేసి అక్కడ కార్యక్రమం జరిగే విధంగా చూడాలని వారి కుటుంబాలని ఆదుకోవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య వారందరికీ సానుభూతి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, సహాయ కార్యదర్శి వరలక్ష్మి,ఉపాధ్యక్షులు వీకముల,లక్ష్మి, తదితరులు పాలు రావడం జరిగింది.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో రాజ శ్యామల యాగంలో పాల్గొన్న:కాట సుధా శ్రీనివాస్ గౌడ్..

**ప్రజావినికిడి,(అమీన్పూర్):**
అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో, కార్తీక మాసం సందర్భంగా శ్రీ రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో 13 మంది వేదపండితుల సమక్షంలో నిర్వహించిన రాజశ్యామల యాగం భక్తిశ్రద్ధలతో ఎంతో ఘనంగా జరిగింది.ఈ పవిత్ర యాగ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి జిల్లా మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం,శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## ప్రజా ఆవాసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ నవంబర్18 ప్రజావినికిడి,**
మన్సూరాబాద్ డివిజన్ ఆగమయ్య కాలనీలో జరుగుతున్న డ్రైన్ పనులను స్థానిక నాయకులు అధికారులచే కలిసి సుధీర్ రెడ్డి పరిశీలించారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ, ఆగమయ్య కాలనీ కెఎల్ఎమ్ షాపింగ్ వెనుక నుండి చేపట్టే ట్రంక్ లైన్ పనులు మెయిన్ లైన్ కు లెవెల్స్ కుదరడం లేదని అధికారులు ఎమ్మెల్యే వివరించారు.పక్క వీధి నుంచి ట్రంక్ లైన్ నాల పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కనకయ్య,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,బాలరాజు గౌడ్,రవి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాజశేఖర్ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**ఎల్లంపల్లి గ్రామాన్ని కలెక్టర్,పోలీస్ కమిషనర్ వెంటనే సందర్శించాలి.. - మృతుడి భార్యకు రూ. 50 లక్షల ఎక్స్గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి..**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
దళితుల సంక్షేమం అభివృద్ధి రక్షణ అని చెబుతున్న ప్రభుత్వం వాటి అమలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దీనికి ఎల్లంపల్లి గ్రామ దళితుడు ఎర్ర రాజశేఖర్ కుల దురహంకార హత్యకు బలైన సంఘటనే ఒక నిదర్శనమని సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య విమర్శించారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు ఎన్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాపై ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.రాజశేఖర్ హత్యకు సంబంధమున్న అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన పోలీసులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భవిత కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వం తరఫున భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఇంత పెద్ద సంఘటన జరిగినాక కూడా ఎమ్మెల్యే శంకర్ కు బాధితులను పట్టించుకునే సమయం లేకపోవడం బాధాకరమని జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రధానంగా విమర్శించారు.ఎక్కడో దూరాన బస్సులో ప్రయాణికులు సజీవ దహనం అయితే వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శంకర్ తన నియోజకవర్గంలోని ఇంత పెద్ద సంఘటన జరిగితే స్పందించకపోవడం బాధాకరమని పగడాల యాదయ్య ఆవేదన చెందారు.సిపిఎం ఆందోళనను ఉద్దేశించి పగడాల యాదయ్య మీడియాతో మాట్లాడుతూ.. రాజశేఖర్ ను ఇన్నోవా వాహనంలోనే చిత్రహింసల గురిచేసి చంపి ఆ తర్వాత ఇతర ప్రాంతంలో దహనం చేయడం జరిగిందని మృతుడి భార్య పోలీసులకు 100 డయల్ చేసి ఫిర్యాదు చేసిందని ఆ తర్వాత పోలీస్ స్టేషన్లో దీనిపై అధికారులు విచారణ చేపట్టకుండా వదిలివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో వెంటనే పోలీసులు స్పందించి ఉంటే రాజశేఖర్ హత్యకు గురయ్యేవాడు కాదని పేర్కొన్నారు.ముఖ్యంగా మృతుడి సోదరుడు చంద్రశేఖర్ భవాని ప్రేమ వ్యవహారంలో తలదుర్చిన షాద్ నగర్ ఎస్సై శ్రీకాంత్ మరో సిబ్బంది, అదేవిధంగా మొయినాబాద్ ఎస్సై తదితరులు రాజశేఖర్ పట్ల దురుసుగా వ్యవహరించారని అతని వేదించారని తమ విచారణలో తెలిసిందని వీరిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అట్రాసిటీ కేసు కట్టాలని డిమాండ్ చేశారు. ఎల్లంపల్లి గ్రామాన్ని పోలీసు కమిషనర్ వెంటనే సందర్శించాలని అదేవిధంగా జిల్లా కలెక్టర్ సైతం గ్రామాన్ని సందర్శించి దళితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.మృతుని కుటుంబంలో భార్యకు ఒక ప్రభుత్వ ఉద్యోగం ఆ కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని అదేవిధంగా అందరిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వర విచారణ జరపాలని పగడాల యాదయ్య డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంలో సిపిఎం పార్టీ ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని న్యాయపోరాటం పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్తంగా కుల దురహంకార హత్య విషయంలో భారీ పోరాటాలను మలుచుతామని తెలిపారు.

**కులాంతర, మతాంతర వివాహాలు చేసుకునే ప్రేమికులకు రక్షణ కల్పించాలి**

కులాంతర మతంత్ర వివాహాలు చేసుకునే ప్రేమికులకు సంఘంలో సమాజంలో ప్రభుత్వాలు రక్షణ కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సిపిఎం స్థానిక డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు డిమాండ్ చేశారు. సిపిఎం ఆందోళన సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.దళితుడు ఎర్ర రాజశేఖర్ ను అత్యంత క్రూరంగా హత్య చేసిన సంఘటనలో పోలీసుల పాత్ర పై సత్వర న్యాయవిచరణ జరపాలని డిమాండ్ చేశారు. మొయినాబాద్ అదేవిధంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో బాధితుల పట్ల ఎస్ఐలు వ్యవహరించిన తీరు అదే విధంగా ప్రేమించిన యువతీ భవాని బంధువు,శ్రీరాములు బాధితులపై తీసుకువచ్చిన పోలీసు ఒత్తిడి తదితర అంశాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని వారి పేర్లను అట్రాసిటీ సెక్షన్ ఎఫ్ఐఆర్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక 142 కుల దృహంకార హత్యలు జరిగాయని ఇవి ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.సమాజంలో మేజర్ గా ఉన్న ప్రేమికులకు రాజ్యాంగం పరంగా వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ప్రభుత్వం ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపకపోతే పెద్ద ఎత్తున డివిజన్ వ్యాప్తంగా భారీ ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.ఇంకా సిపిఎం నాయకులు శ్రీను నాయక్,బీసా సాయిబాబు ఈశ్వర్ నాయక్, కొంగరి నర్సింలు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్,టౌన్ సెక్రటరీ శివ శంకర్,అర్షద్,మోహన్ కృష్ణ,రాజు,కావాలి రాజు కృష్ణ, రమేష్,శ్రీను,మైలారం జంగయ్య కృష్ణయ్య రాములు తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆసియాలో అతి ముఖ్యమైన భారతదేశంలోని

# అతిపెద్ద విద్యా సదస్సుకు హాజరైన అధ్యాపకుడు
# అర్ధ శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఆసియాలోనే అతి ముఖ్యమైనదిగా పిలవబడే దేశం లోనే పెద్దదైన విద్యాసదస్సు మంగళవారం రోజు ఢిల్లీలో ప్రారంభమైంది. దీనికి తెలంగాణ రాష్ట్రం నుంచి మొగిలిగిద్ద వాసి ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో ప్రపంచ దేశాల్లోని అత్యంత ముఖ్యమైన విద్యా మార్పులు బోధన మార్పులు, మెలుకువలు ప్రదర్శిస్తారు. అలాగే ప్రపంచం లోని వివిధ దేశాల విద్యా ప్రతినిధులు హాజరయ్యారు.

**అమెరికాలో టీచర్ ఉద్యోగాలు పొందాలంటే సులువు : అతిశే జైన్**

సురాస ఇంటర్నేషనల్ టీచర్ కెరియర్ ప్రతినిధి. తెలంగాణలో టీచర్లు ముందుకు వస్తే వారికి నామినల్ ఫీస్ తో ట్రైనింగ్ ఇచ్చి ఇంగ్లాండ్ లో ఉద్యోగాలు కల్పిస్తాం రవీందర్ రెడ్డితో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి జస్టిన్ స్పెన్సివిక్. అలాగే జర్మనీ విద్యాసంస్థ ప్రతినిధి లూకాస్ నుల్లి కూడా తెలంగాణలో అడిగిన వారికి ఒకేషనల్ టీచర్స్ కి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ప్రపంచంలోనే చాలా దేశాలు తమ విద్యార్థులకు అందిస్తున్న టెక్నాలజీని బోధన పద్ధతులను , ప్రదర్శించే అతిపెద్ద ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్ ఢిల్లీలోని యశో భూమి లో ఏర్పాటు చేశారు. ఈ పెద్ద విద్యా ప్రదర్శనకు హాజరైన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి బ్రిటిష్ విద్య ప్రతిదులను కన్సల్టె మాట్లాడితే వారు తెలంగాణలో ఎవరైనా టీచర్లు ముందుకు వస్తే వారికి నామినల్ ఫీస్ తో ట్రైనింగ్ ఇచ్చి లండన్ పాఠశాలలలో ఉపాధ్యాయ వృత్తిలో అవకాశాలు కూడా కల్పిస్తామని చెప్పడం జరిగింది. అలాగే కోరుకున్న ప్రాంతంలో డిగ్రీ కళాశాలలో, పాఠశాలల్లో కొలాబరేషన్ చేసుకుని బోధకులకు శిక్షణ కూడా ఇస్తామని పేర్కొన్నారు.
అలాగే అమెరికా లో టీచర్ ఉద్యోగాలు పొందాలంటే అమెరికాలో ఆన్లైన్లో మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చేస్తే అక్కడ ఉద్యోగాలు పొందడానికి తగిన బోధన సహా సహకారాలు అందిస్తామని సురాస ఇంటర్నేషనల్ టీచర్ కెరియర్ ప్రతినిధి అతిషే జైన్ తెలిపారు. ఇక్కడ ప్రదర్శనలో రోబో టీచర్ ప్రత్యేక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అత్యంత కష్టమైన సిలబస్ బోధించడానికి,ప్రత్యేక అంశాలు పొందించడానికి ఈ రోబో టీచర్ ఎంతగానో సహాయపడుతుందని తెలిపారు.ఇందులో వివిధ దేశాల్లో హైస్కూల్లో, కాలేజీ స్థాయిలలో అమలు చేస్తున్న బోధనలోని పద్ధతులను ఇక్కడ ప్రదర్శిస్తారు. అలాగే ప్రపంచంలోనే వివిధ దేశాల విద్యాసంస్థ ప్రతినిధులు సందర్శించి వారికి కావాల్సిన టెక్నాలజీని పొందే అవకాశం ఇక్కడ ఉంది. ఇందులో ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యలో వాడేటువంటి కొత్త కొత్త టెక్నాలజీల ను ప్రదర్శించి వాటి ద్వారా అవసరమైన వారికి డెమోలు కూడా ఇస్తున్నారు.

# యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారాలి..

**షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ.. - పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ..**

**పోలీసు సిబ్బందికి ఏసిపి లక్ష్మీనారాయణ కీలక సూచనలు.. - డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పోలీసులకు పిలుపు..**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని సమాజంలో ప్రమాదకర మత్తు పదార్థాల విష వలయం నుండి యువతీ యువకులను ప్రజలను వీటి బారి నుండి తప్పించేందుకు ప్రతి పోలీసు యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారి విధి నిర్వహణలో చాక చక్యంగా వ్యవహరించాలని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్.లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ విజయకుమార్ నేతృత్వంలో మత్తు పదార్థాల నిషేధానికి ఏసిపి లక్ష్మీనారాయణ పోలీసు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది తమ విధినిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చకచక్యంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని బాధ్యతగా ఉన్నతాధికారులకు చేరవేయాలి అన్నారు. డ్రగ్స్ ను నిషేధించడం నివారించడం ప్రధాన బాధ్యతగా ఉండాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు,యువత డ్రగ్స్ దూరంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.డ్రగ్స్, గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి యువత భాగస్వామ్యం కావాలన్నారు. విద్యార్థులు,యువత తమ పరిసరాలు, విద్యాలయాలు, ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా, తరలించినా,సమాచారం ఇవ్వాలన్నారు. డ్రగ్స్‌రహిత సమాజంతో రాష్ట్రంలాగే దేశం ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులు,యువత డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌గా మారాలన్నారు.ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది అందరూ కలిసి డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేశారు.

# తుమ్మల లాంటి నేతలను వదులుకోవడం తప్పే

## అందుకే బిఆర్ఎస్ మూడోసారి మట్టి కరిచింది

**తెలంగాణలో ప్రతిపక్షం అన్నింటా ఫెయిల్ ఇప్పుడా బాధ్యతను జాగృతి పోషిస్తుంది**


**ఖమ్మంలో మీడియాతో కవిత సంచలన వ్యాఖ్యలు**



ఖమ్మం,**నవంబర్18 ప్రజావినికిడి,**
రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షం బాధ్యతగా వ్యవహరించటంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బలమైన నేత తుమ్మల నాగేశ్వరావును బీఆర్ఎస్ వదులుకోవడంతోనే మూడోసారి అధికారంలోకి రాకుండా పోయిందంటూ వ్యాఖ్యలు చేశారు. తుమ్మల బయటకు వెళ్లడంతోనే రాష్ట్రంలో గులాబీ పార్టీ పరిస్థితి తలకిందులైందన్నారు. తుమ్మల లాంటి నేతను బీఆర్ఎస్ వదులుకోవడం నూటికి నూరు శాతం పెద్ద తప్పే అని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్షం ఫెయిల్ అయ్యిందని.. తన బాధ్యతను నిర్వర్తించలేకపోతోందని వ్యాఖ్యలు చేశారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్రను భవిష్యత్తులో తాము పోషించబోతున్నామన్నారు. కొత్త రాజకీయ పార్టీ గురించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. తనను ఏ విధంగా పార్టీ నుంచి బయటకు పంపారనే విషయాన్ని తెలియజేశారు. రాజకీయ పార్టీ గురించి ఇప్పుడప్పుడే ఆలోచన చేయటం లేదని కవిత అన్నారు. బీఆర్ఎస్‌లో నుంచి తనను సస్పెండ్ చేశారని.. ఆ పార్టీతో తనకెటువంటి సంబంధాలు లేవని స్పష్టం చేశారు. కుట్రతో బీఆర్ఎస్ నుంచి తనను బయటికి పంపించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంతమంది కుట్ర చేసి తనను.. తన కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి దూరం చేశారన్నారు. తన జీవితంలో చిన్న పొరపాటు కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తనకు ఎక్కడా ఎటువంటి అవకాశం ఇవ్వలేదని.. కనీసం ఒక టీచర్ పోస్ట్ కూడా ట్రాన్స్ఫర్ చేయించుకోలేకపోయానని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌లో జాగృతి కార్యకర్తలకు అన్యాయం చేశారని... కనీస గుర్తింపు ఇవ్వలేదని కవిత సంచలన కామెంట్స్ చేశారు. కవిత ఇంకా మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన జిల్లా ఖమ్మం జిల్లా అని జాగృతి అధ్యక్షురాలు అన్నారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఖమ్మం జిల్లా పూర్తిగా మారిపోయిందని గుర్తుచేశారు. వెంగళరావు హయాంలో జిల్లా విశేషంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరువాత పెద్దలు తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. ఇప్పుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. ఖమ్మం అభివృద్ధి కోసం ఎవరి ప్రయత్నం వారు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందలేదని అన్నారు. ఇంకా ఖమ్మం అభివృద్ధి చెందాల్సి ఉందని.. సీతారామ ప్రాజెక్టును కూడా వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక తెలంగాణ రావాలన్నదే తన ఆశయమని.. అవకాశం, అధికారం, ఆత్మగౌరవం కోసమే తన పోరాటమని కవిత స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి విప్లవాత్మక మైన మార్పులు రావాలని.. అన్ని వర్గాలకు అధికారం అందాలని ఆకాంక్షించారు. బీసీలకు భిక్షం వేయొద్దని.. బిక్షం వేస్తే తీసుకోవడానికి వాళ్ళు బిచ్చగాళ్ళు కాదన్నారు. బీసీల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో దొంగ దీక్షలు చేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతారని.. నూటికి నూరు శాతం బీసీలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జమలాపురం టెంపుల్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జమలాపురం ఆలయంపై దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు

## పెళ్లి ఆహ్వాన పత్రిక అందచేసిన రాహుల్ సిప్లిగంజ్

హైదరాబాద్,**నవంబర్18 ప్రజావినికిడి,** ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ పెళ్లి ఈ నెల 27న జరుగనుంది. ఈ మేరకు కాబోయే భార్యతో కలసి ఆయన సిఎం రేవంత్‌ను కలిసి పత్రిక అందచేశారు. తన పెళ్లికి రావాలనిఆహ్వానించారు. అందుకు సిఎం సానుకూలంగా స్పందించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# భారత్‌కు తలనొప్పిగా బంగ్లా పరిణామాలు !

**నవంబర్18 ప్రజావినికిడి,**
ఏదేశాన్ని తిన్నగా బతకనీయకుండా ఆటలాడడం అమెరికాకు అలవాటుగా మారింది. అన్ని దేశాలపైనా ఆంక్షలు విధించడం, మోయలేని సుంకాలు విధించడం, బెదిరించడం పరిపాటిగా మారింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే, 500 శాతం పన్నులు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిం చారు. ప్రపంచ దేశాలన్నీ తన కనుసన్నల్లో ఉండాలన్న కోరిక అమెరికాలో బలంగా నాటుకుంటోంది. అందుకు అవసరమైన అన్ని కుయుక్తులు పన్నుతోంది. ఒక్కో దేశంలో వేలుపెడుతూ వాటిని కంట్రోల్ చేస్తోంది. ఇజ్రాయిల్‌ను అడ్డం పెట్టుకుని పాలస్తీనాపై దాడికి తెగించింది. ఇరాన్, ఖతార్‌లపైనా విరుచుకు పడింది. అలాంటి అవకాశం లేని చోట్ల రాజకీయంగా వేలుపెట్టి అక్కడున్న పాలకులను మార్చేస్తోంది. ఒక్క భారత్‌లోనే అది సాధ్యం కావడం లేదు. చైనాలో అస్సలు సాధ్యం కాదు. భారత్ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం కావడం, విభిన్న మతాలు, కులాల సమాహారం కావడంతో ఇక్కడ దాని పప్పులు ఉడకలేదు. ఇక్కడా రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇటీవలి వరుస ఆందోళనలు చూస్తుంటే సిఐఎ బాగా పని చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. మన పక్కనే ఉన్న బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో పరోక్షంగా అమెరికా పాత్ర ఉంది. అలాగే పాక్‌ను మరోమారు దువ్వుతున్నారు. నేపాల్‌లో గొడవలు సృష్టించారు. భారత్‌ను దెబ్బతీసేందుకు చుట్టుపక్కల దేశాల్లో అలజడులు సృష్టిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై ఆంక్షలు విధించారు. వీసాల విషయంలో అనేక రకాల నిబంధలను పెట్టారు. బంగ్లాదేశ్‌నే తీసుకుంటే అక్కడా అలజడుల వెనక అమెరికా హస్తం ఉందని అంతర్జాతీయ నిపుణులు ఆరోపిస్తున్నారు. ఇతరదేశాల్లో వేలు పెట్టడం వల్ల తాము చాలా నష్టపోయామని అమెరికా ఇంటిలిజెన్స్ చీఫ్ తులసీగబ్బార్ ఆమధ్య అంగీకరించారు.

అయినా వెనకటి గుణమేల మారు అన్న చందంగా అమెరికా పరిస్థితి ఉంది. బంగాదేశ్‌లనే తీసుకుంటే అక్కడ హసీనాను గద్దె దించడం, యూనస్‌ను గద్దెనెక్కించడం చకచకా జరిగి పోయాయి. ఇప్పుడు హసీనాకు ఉరిశిక్షను కూడా విధించారు. దాదాపు రెండు దశాబ్దాల క్రితం రసాయన ఆయుధాల పేరుతో ఇరాక్‌పై దాడిచేసి అక్కడ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని అమెరికా గద్దె దింపింది. అలాగే సద్దాంను విచారణ పేరుతో బంధించి ఉరితీసే వరకు నిద్రపోలేదు. సరిగ్గా ఇప్పుడు బంగ్లాదేశ్‌లో జరుగుతున్న తీరు కూడా ఇరాక్‌ను పోలివుంది. హసీనా భారత్‌కు అనుకూలంగా ఉండడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదని అర్థం అవుతోంది. అందుకే ఆమెను పదవీచ్యుతురాలిని చేశాక భారత్‌లో ఆశ్రయం పొందారు. ఇప్పుడు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మరణశిక్షకు అర్హురాలని అక్కడి ట్రిబ్యునల్ నిర్ణయించింది. ముగ్గురు సభ్యుల ఈ ట్రిబ్యునల్ హసీనా ఎన్నో దుర్మార్గాలకు పాల్పడిందని ఏకరువు పెట్టింది. తనకు వ్యతిరేకంగా నిరసన చేస్తున్నవారిని కాల్చిపారేయమని ఆమె ఆదేశించారని, డ్రోన్లు, హెలికాప్టర్లు ఉపయోగించి మరీ నిరసనకారులపై మారణాయుధాలతో విరుచుకుపడమని భద్రతాబలగాలను ఒత్తిడిచేశారని న్యాయమూర్తులు తేల్చారు. అధికారంలో కొనసాగడానికి అత్యంత అమానుషంగా ప్రవర్తించా రంటూ, తీవ్రంగా



గాయపడిన నిరసనకారులను సకాలంలో ఆస్పత్రికి తరలించడానికి కూడా భద్రతాదళాలు నిరాకరించాయని న్యాయమూర్తులు ప్రకటించారు. తీర్పు ఇవ్వడంలో జాప్యం జరిగినందుకు క్షమించమని కూడా ఒక న్యాయమూర్తి అన్నారు. తీర్పు వెలువడగానే, యూనిస్ ప్రభుత్వం హసీనాను తమకు అప్పగించమని డిమాండ్ చేయడం చూస్తూనే ఉన్నాం. ట్రిబ్యునల్ తీర్పు ఎలా రాబోతున్నదో ఊహకు అందనిదేమీ కాదు. సరిగ్గా యాభైయేళ్ళక్రితం జరిగిన సైనిక కుట్రలో తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులను కోల్పోయి, ఆరేళ్ళపాటు భారత్‌లో ఇందిర నీడన తలదాచుకొని, తిరిగి స్వదేశంలో కాలూని అధికారాన్ని చేజిక్కించుకున్న హసీనా గతం ఇప్పుడు అందరికీ గుర్తుకువస్తోంది. జియావుర్ రహ్మాన్ భార్య ఖలీదాజియామీద అలుపెరగని, సాహసోపేత పోరాటాలు చేశారు. ఇద్దరు బేగంల మధ్య సాగిన ఆధిపత్య పోరాటంలో ముజబూర్ రహ్మాన్ కుమార్తె పైచేయి సాధించారు. ఖలీదా సహా బీఎన్పీ అధినాయకుల నిర్బంధాలు, ఆ పార్టీకి అండగా ఉన్న జమాతే వంటి ఇస్లామిక్ ఛాందసశక్తులను అధికారికంగానూ, అనధికారికగానూ హసీనా చీల్చిచెండాడారు. హసీనా పాలనలో బంగ్లాదేశ్ వేగంగా వృద్ధిచెందింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి, పేదరిక నిర్మూలనలోనూ మంచిపేరు తెచ్చుకుంది. తనకు వ్యతిరేకంగా సాగిన విద్యార్థి ఉద్యమంపట్ల హసీనా నిర్దయగా వ్యవహరించారన్నదీ వాస్తవమే. ఆ తరువాత ఆమె దిగివచ్చినా, అప్పటికే పరిస్థితి చేజారింది. రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం తన లక్ష్యాన్ని సాధించు కున్న తరువాత నిజానికి చల్లారినా, స్వల్పకాలంలోనే తిరిగి రాజుకోవడం వెనుక జమాత్ ఇస్లామీ, బీఎన్పీ ఉండటంతో ఆమె కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని అంటారు. పాకిస్థాన్ ఒత్తిడి కారణంగా అమెరికా, దాని మిత్రదేశాలు కొన్ని ఆమెకు పూర్తి వ్యతిరేకంగా వ్యహరించాయి. ఆమె ఢిల్లీ పారిపోయి వచ్చిన తరువాత, బంగ్లాదేశ్‌లో అప్పటినుంచి ఇప్పటివరకూ సాగిన పరిణామాలన్నీ ఆమె పట్ల ఏయే శక్తులు ఏ లక్ష్యాల సాధనకోసం కత్తికట్టాయో తెలియచెబుతాయి. గృహనిర్బంధంలో ఉన్న ఖలీదా విదేశీ చికిత్సతో ఎన్నికలకు సిద్ధపడటం, వేలాదిమంది జమాత్ యోధులు జైళ్ళ నుంచి బయటకు రావడం, ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను మాత్రమే కాదు, ఆయన ఆధ్వర్యంలో సాగిన విముక్తి పోరాటాన్ని సైతం చరిత్ర నుంచి చెరిపేసి, అప్పట్లో ఊచకోతకోసిన పాకిస్థాన్‌ను ఘనంగా ఊరేగించడం చూస్తూనే ఉన్నాం. ఓ రకంగా పాకిస్థాన్ ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించిది. ఇలా భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను, బంగ్లాదేశ్‌ను ఎగదోయడం వెనక ఎవరున్నారన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే పలుమార్లు ఆమె అప్పగిం చాలని యూనిస్ ప్రభుత్వం కోరుతూ వచ్చింది. ఇప్పుడు ఉరిశిక్ష విధించారు. కనుక భారత్ మీద ఒత్తిడి పెంచేందుకు ఇప్పుడు మరో ఆయుధం చేతికి అందివచ్చింది. ఇదంతా పెద్దన్న ఆడిస్తున్న నాటకమని తెలుసుకోవడానికి పెద్దగా తెలివి తేటలు అక్కర్లేదు.

# ఇది అక్రమ అరెస్ట్

## వైసీపీ నేత కారుమూరి వెంకటరెడ్డి అరెస్ట్.. అంబటి రాంబాబు ఫైర్



**నవంబర్18 ప్రజావినికిడి,**
వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకటరెడ్డిని ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఉదయం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన తాడిపత్రి పోలీసులు, ఆయన్ను అదుపులోకి తీసుకుని ఏపీకి తరలించారు. మరోవైపు, ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల తీరుపై ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అరెస్ట్‌పై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం, పోలీసుల వైఖరిపై ఆయన మండిపడ్డారు. వెంకటరెడ్డిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. "ఆయనను తాడిపత్రికి తీసుకెళ్లారని తెలిసింది. కానీ అరెస్ట్‌కు గల కారణాలను పోలీసులు వెల్లడించకపోవడం దారుణం. కేవలం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగింది" అని అంబటి విమర్శించారు. వెంకటరెడ్డి వ్యాఖ్యల్లో నిజం ఉందో లేదో ప్రభుత్వం పరిశీలించాలి కానీ, ఇలా అరెస్ట్ చేయడం భయంకరమైన ధోరణి అని అంబటి అన్నారు. టీటీడీ పరకామణి చోరీ కేసు విచారణకు వెళుతూ మరణించిన సీఐ సతీశ్ కుమార్ ఘటనపై మాట్లాడితే అరెస్ట్ చేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్ ఆదేశిస్తేనే పోలీసులు అరెస్టులు చేస్తున్నారా? అని నిలదీశారు. కొందరు పోలీసు అధికారుల తీరు మారకపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. వెంకటరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారో, ఎప్పుడు కోర్టులో హాజరుపరుస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

# గడువుకు ముందే కగార్ విజయవంతం

## బిజెపి చీఫ్ పివిఎస్ మాధవ్ వెల్లడి



**విజయవాడ,నవంబర్18 ప్రజావినికిడి,**దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆపరేషన్ కగార్ నిర్దేశించుకున్న లక్ష్యాని కంటే ముందుగానే చేరుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. ఈ నేపథ్యంలో బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విజయవాడలో స్పందించారు. మావోయిస్టుల షెల్టర్ జోన్లు భగ్నం చేసే దిశగా పోలీసులు కదలడంతోపాటు విజయవాడలో మావోయిస్టుల అరెస్టులు అందుకు తార్కాణమని పేర్కొన్నారు. మావోయిస్టులు మూలాలున్న అన్ని ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించాలని పోలీసులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రశాంతంగా ఉండే జిల్లాల్లో షెల్టర్ జోన్లుగా మావోయిస్టులు మార్చుకోవడం ఆందోళన కలిగించే అంశమన్నారు. మావోయిస్టులకు షెల్టర్ ఇచ్చిన వారితోపాటు సహకారం అందిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాలని పోలీసులకు ఆయన సూచించారు.

# మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌ను ధృవీకరించిన లడ్డా

## హిడ్మా సహా ఆరుగురు మృతి చెందారని వెల్లడి

## డెడ్‌బాడీలను పోస్ట్‌మార్టమ్ కోసం రంపచోడవరం తరలింపు

రంపచోడవరం,**నవంబర్18 ప్రజావినికిడి,**




అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. మంగళవారం ఉదయం 6-7 గంటల మధ్య భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ వివరాలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్‌తో కలిసి ఆయన వెల్లడించారు. గత రెండు రోజులుగా ఇంటెలిజెన్స్ సమాచారంతో గాలింపు చర్యలను విస్తృతంగా చేపట్టామని మహేశ్‌చంద్ర లడ్డా తెలిపారు. కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోందని చెప్పారు. మావోయిస్టుల నుంచి వివిధ రకాలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మరోవైపు కృష్ణా జిల్లాతో పాటు విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. వీరిలో 9 మంది కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారని వివరించారు. ఎన్÷-కౌంటర్ ప్రాంతంలో మరో ఐదుగురు మావోయిస్టులు అక్కడి నుంచి తప్పించు కున్నారని చెప్పారు. ఇటీవల మావోయిస్టులకు సహకరిస్తున్న 31 మందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా మరో 26 మందిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని అడిషనల్ డీజీ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టులు ఛత్తీస్‌ఘడ్‌కు చెందినవారని గుర్తించామని, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందిస్తున్నామని వెల్లడించారు.

# ఏఐని గుడ్డిగా నమ్మి మోసపోవద్దు

## ప్రత్యామ్నాయాలను కూడా అన్వేషించాలి

## గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్

లండన్,**నవంబర్18 ప్రజావినికిడి,**



ఏఐని గుడ్డిగా నమ్మి మోసోవద్దని ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గురించి గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ హెచ్చరిక చేశారు. ఏఐ ఇచ్చే సమాధానాలను గుడ్డిగా నమ్మొద్దంటూ యూజర్లకు సూచించారు. అలాగే, ఏఐ కంపెనీలకూ కీలక సూచన చేశారు. ఏఐ పెట్టుబడుల బూమ్ ఏ దశలోనైనా పగిలిపోవచ్చని, అందుకు కంపెనీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆ ప్రభావానికి ఎవరూ అతీతులు కాదని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మౌలిక సదుపాయాలు, పరిశోధనలపై 5 బిలియన్ పౌండ్లను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. బీబీసీకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత ఏఐ మోడళ్లలో తప్పులు చేసే అవకాశం ఉందని, అందువల్ల ఇతర టూల్స్‌తోనూ సమాచారాన్ని ధ్రువీకరించుకోవడం అవసరమని సుందర్ పిచాయ్ అభిప్రాయపడ్డారు. ఏఐపైనే ఆధారపడకుండా, విభిన్న మాధ్యమాలతో కూడిన సమాచార వ్యవస్థ ఉండటం ముఖ్యం అని పేర్కొన్నారు. 'ఆ కారణంగానే ప్రజలు గూగుల్ సెర్చ్‌ను కూడా ఉపయోగిస్తున్నారు. కచ్చితమైన సమాచారాన్ని అందించేందుకు మేం చాలా కృషి చేస్తాం' అని ఆయన చెప్పారు. సృజనాత్మక రచన వంటి విషయాల్లో ఏఐ ఉపయోగకరమే అయినా.. ఏఐ చెప్పిందంతా నమ్మడం సరికాదని పిచాయ్ చెప్పారు. ఈ రంగంలో అత్యాధునిక ఏఐ సాంకేతికతలో కూడా కొన్ని పొరపాట్లు తప్పవని ఆయన తెలిపారు. ఇటీవల గూగుల్ తన జెమినీ చాట్‌బాట్ ఆధారిత ఏఐ మోడ్‌ను సెర్చ్‌లో ప్రవేశపెట్టింది. వినియోగదారులకు నిపుణులతో మాట్లాడుతున్న అనుభవం ఇవ్వడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుత ఏఐ పెట్టుబడుల వృద్ధి రోజురోజుకీ పెరిగిపోతున్నప్పటికీ, దానిలో అహేతుకత కూడా కనిపిస్తోందన్నారు. చిప్‌ల నుంచి యూట్యూబ్ డేటా వరకు, మోడళ్ల నుంచి ఫ్రాంటియర్ సైన్స్ వరకు అన్ని సాంకేతిక సెగ్మెంట్‌లను స్వయంగా కలిగి ఉండటం వల్లే ఏఐ మార్కెట్‌లో ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టుకునే స్థాయిలో గూగుల్ ఉందని పిచాయ్ అన్నారు. అలాగే యూకేలో తమ పెట్టుబడులు విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.

# శబరిమలకు పోటెత్తిన అయ్యప్పలు

## దాదాపు రెండులక్షల మంది రాక -క్యూలైన్ల నిర్వహణలో బోర్డు విఫలం

తిరువనంతపురం,**నవంబర్18 ప్రజావినికిడి,**)మండల- మకరవిళక్కు వార్షిక తీర్థయాత్ర నేపథ్యంలో కేరళలోని శబరిమల అయ్యప్ప క్షేత్రానికి భక్తులు పోటెత్తుతున్నారు. తొలి రెండు రోజుల్లోనే దాదాపు రెండు లక్షల మందికి పైగా చేరుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పంబ నుంచి సన్నిధానం మార్గంలోనూ విపరీతమైన రద్దీ నెలకొంది. చాలామంది బారికేడ్లను ఎక్కుతూ కనిపించారు. రద్దీ నియంత్రణ విషయంలో దేవస్థానం బోర్డు, ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. భక్తుల రద్దీకి సరిపడా ఏర్పాట్లు చేయలేదని ఆలయ బోర్డు ట్రస్టు, ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. దీంతో దర్శనం కోసం



భక్తులు గంటలతరబడి నిలబడాల్సి వచ్చింది. ఆలయ ప్రాంగణం, పంబ నుంచి నడక మార్గంలో ఇసుకేస్తే రాలనంత భక్తజనం ఉండటంతో.. ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు సిబ్బంది, పోలీసులకు రద్దీ నియంత్రణ తలకు మించిన భారంగా మారింది. దర్శనం చేసుకుని వచ్చే భక్తులకు ఆ మార్గంలో ట్రాక్టర్లు, జేసీబీల రాకపోకలతో ఇబ్బందులు తప్పలేదు. పోలీస్ బందోబస్తు అంతంతమాత్రంగానే ఉందని పలువురు భక్తులు ఆరోపించారు. కొండపై వెళ్లే దారిలో గంటలు తరబడి నిలబెట్టడం, సమస్యను వినే వారు లేకపోవడం, సరైన సమాచార వ్యవస్థ లేకపోవడం వంటి వైఫల్యాలు అడుగడుగునా ఉన్నాయి. రద్దీ నియంత్రణ కోసం నీలక్కల్, ఇతర ప్రదేశాల్లో భక్తులు ముందుకు కదలకుండా తాత్కాలికంగా ఆంక్షలు విధించారు. అయితే శబరిమలలో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని ఏడీజీపీ శ్రీజిత్ తెలిపారు. రద్దీ నియంత్రణ వ్యవస్థ త్వరలోనే పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుందని చెప్పారు. సరైన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం, టీడీబీ విఫలమయ్యాయని కేరళ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నేత వీడీ సతీశన్ ఆరోపించారు.



# పాకిస్తాన్ సంచలన విజయం

రైజింగ్ స్టార్ ఆసియా కప్ 2025లో భాగంగా పాకిస్తాన్ షాహీన్స్, యూఏఈ జట్ల మధ్య జరిగిన 9వ మ్యాచ్‌లో పాకిస్తాన్ సంచలన విజయం నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ బౌలర్లు చూపించిన ఆధిపత్యం మామూలుగా లేదు. యూఏఈ జట్టును తక్కువ స్కోరుకే కట్టడి చేయడంతో పాటు, పాకిస్తాన్ బ్యాటర్లు కేవలం 32 బంతుల్లోనే లక్ష్యాన్ని ఛేదించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ జట్టు బ్యాటింగ్ ఎంచుకోవడం పూర్తిగా తప్పుగా నిరూపించబడింది. పాకిస్తాన్ బౌలర్లు తొలి ఓవర్ నుంచే వికెట్లు తీయడం మొదలుపెట్టారు. యూఏఈ బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. దీంతో యూఏఈ జట్టు కేవలం 18 ఓవర్లలోనే 59 పరుగులు చేసి ఆలౌట్ అయింది. యూఏఈ తరఫున సయ్యద్ హైదర్ 19 బంతుల్లో 20 పరుగులు చేయగా, మహమ్మద్ ఫరాజుద్దీన్ 12 పరుగులు మాత్రమే చేయగలిగాడు. మిగిలిన బ్యాటర్లు ఎవరూ రెండంకెల స్కోరు కూడా దాటలేకపోయారు. పాకిస్తాన్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్ అద్భుతంగా రాణించాడు. సూఫియాన్ ముకీమ్ 4 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 12 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. అహ్మద్ డానియాల్ 3 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. మాజ్ సదాకత్ కూడా 2 వికెట్లు తీశాడు. వీరే కాకుండా, షాహిద్ అజీజ్, అరఫాత్ మిన్హాస్, ముహమ్మద్ షాజాద్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. పాకిస్తాన్ జట్టుకు 60 పరుగుల సులువు లక్ష్యం లభించింది. ఈ లక్ష్యాన్ని పాకిస్తాన్ కేవలం 5.2 ఓవర్లలోనే, ఒక వికెట్ కోల్పోయి ఛేదించి వేసింది. అంటే, లక్ష్యాన్ని చేరుకోవడానికి వారికి కేవలం 32 బంతులు మాత్రమే అవసరమయ్యాయి. పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్ మాజ్ సదాకత్ 15 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 37 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి నాటౌట్‌గా నిలిచాడు. మరో బ్యాటర్ గాజీ ఘోరీ 12 బంతుల్లో 16 పరుగులు చేసి అజేయంగా వెనుదిరిగాడు. ఈ అద్భుతమైన విజయంతో పాకిస్తాన్ షాహీన్స్ గ్రూప్ బిలో తమ ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచింది. అంతకుముందు భారత్ మరియు ఒమన్ జట్లను కూడా పాకిస్తాన్ ఓడించింది.

# బవుమా అరుదైన రికార్డు..



సొంతగడ్డ స్పిన్ పిచ్ మనకు అడ్డా! అలాంటి చోట, 124 పరుగుల టార్గెట్‌ను ఛేదించలేక టీమ్‌ఇండియా కుప్పకూలడం ఫ్యాన్స్‌కు పెద్ద షాక్. 15 ఏళ్ల తర్వాత మన గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ గెలిచి చరిత్ర సృష్టించింది. అయితే, ఈ ఓటమి కంటే ఎక్కువగా ఇప్పుడు సౌతాఫ్రికా కెప్టెన్ గురించే పెద్ద చర్చ నడుస్తోంది. అతను కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో కూడా గెలిచాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఒక అరుదైన రికార్డును కొనసాగిస్తున్నాడు. అతను టెస్ట్ కెప్టెన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు సౌతాఫ్రికా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. బవుమా మొత్తం 11 టెస్టులకు నాయకత్వం వహించగా, అందులో 10 మ్యాచ్‌లలో సౌతాఫ్రికా గెలిచింది, మరో మ్యాచ్ డ్రాగా ముగిసింది. అతని కెప్టెన్సీలోనే ఆస్ట్రేలియాపై డబ్ల్యూటీసీ ఫైనల్ కూడా గెలిచారు. ఇప్పుడు టీమ్‌ఇండియా లాంటి బలమైన జట్టును సొంత గడ్డపై ఓడించి, తన అజేయమైన రికార్డును కొనసాగించడం విశేషం. ఈ మ్యాచ్ ఓటమికి పూర్తిగా భారత బ్యాటర్లదే బాధ్యత. 124 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమ్‌ఇండియా, కేవలం 93 పరుగులకే కుప్పకూలింది. 30 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. మన టాప్ ఆర్డర్ పూర్తిగా ఫెయిల్ అయింది. యశస్వి జైస్వాల్ (0), కేఎల్ రాహుల్ (1), కెప్టెన్ రిషభ్ పంత్ (2), ధ్రువ్ జురెల్ (13) దారుణంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (31), రవీంద్ర జడేజా (18), అక్షర్ పటేల్ (26) కాసేపు పోరాడినా, అది విజయానికి సరిపోలేదు. స్పిన్ పిచ్‌పై సౌతాఫ్రికా స్పిన్నర్లు చెలరేగిపోయారు. ఈ పిచ్‌ను ఇండియా స్పిన్నర్లు (జడేజా, అక్షర్, కుల్దీప్) కోసం తయారుచేశారు. కానీ, మన స్పిన్నర్ల కంటే సౌతాఫ్రికా స్పిన్నర్ సైమన్ హార్మర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మరోవైపు కేశవ్ మహారాజ్ కూడా కీలక వికెట్లు తీశాడు. మన బ్యాటర్లు సొంత పిచ్‌పైనే స్పిన్‌ను ఆడలేక చేతులెత్తేయడం విమర్శలకు తావిస్తోంది. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సౌతాఫ్రికా మన గడ్డపై టెస్ట్ మ్యాచ్ గెలవడం ఇదే తొలిసారి. ఓటమి తర్వాత కెప్టెన్ రిషభ్ పంత్ మాట్లాడుతూ, "మేము ఈ లక్ష్యాన్ని ఛేదించాల్సింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఒత్తిడి పెరిగిపోయింది" అని ఒప్పుకున్నాడు. అయితే, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం పిచ్‌ను వెనకేసుకొచ్చాడు. "ఇది ఆడలేని వికెట్ ఏమీ కాదు. మాకు కచ్చితంగా ఇలాంటి వికెట్లే కావాలి. క్యూరేటర్ మాకు పూర్తి సపోర్ట్ ఇచ్చాడు" అని అన్నాడు. అంటే, మనకు కావాలని స్పిన్ పిచ్ తయారు చేయించుకుని, మనమే అందులో ఫెయిల్ అయ్యామని గంభీర్ పరోక్షంగా ఒప్పుకున్నాడు. ఇది గత 6 హోమ్ టెస్టుల్లో ఇండియాకు 4వ ఓటమి కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా గెలిచిందంటే, దానికి కెప్టెన్ బవుమా బ్యాటింగ్ కూడా ఒక కారణం. రెండో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా 93/7తో, కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు ఇండియా త్వరగా వికెట్లు తీస్తుందనుకుంటే, కెప్టెన్ బవుమా (55 నాటౌట్) అడ్డుగోడలా నిలబడ్డాడు. కార్బిన్ బాష్ (25)తో కలిసి 44 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. ఆ ఆధిక్యమే చివరికి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. ఆసీస్‌ను డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఓడించి, ఇప్పుడు ఇండియాను సొంతగడ్డపై ఓడించి, బవుమా తన కెప్టెన్సీకి తిరుగులేదని నిరూపించుకున్నాడు.

# బాబర్ పై కొరడా ఝుళిపించిన ఐసీసీ



పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ అజామ్ పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్య తీసుకుంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని లెవల్ 1 నిబంధనను ఉల్లంఘించినందుకు గాను, బాబర్ అజామ్‌పై అతని మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా విధించారు. ఈ సంఘటన శ్రీలంకతో జరిగిన మూడో వన్డే మ్యాచ్‌లో జరిగింది. ఆటగాళ్ల క్రమశిక్షణ విషయంలో ఐసీసీ ఎంత కఠినంగా ఉంటుందో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. రావల్పిండిలో నవంబర్ 16న జరిగిన పాకిస్తాన్ %జం% శ్రీలంక మూడో వన్డే మ్యాచ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. పాకిస్తాన్ బ్యాటింగ్ చేస్తున్న 21వఓవర్‌లో, బాబర్ అజామ్ అవుట్ అయిన తర్వాత క్రీజ్ వదిలి వెళ్లే ముందు తన బ్యాట్‌తో స్టంప్స్‌ను కొట్టాడు (లేదా బంతిని స్టంప్స్‌పై కొట్టాడు). ఈ చర్యను ఐసీసీ ఆచార నియమావళిలోని ఆర్టికల్ 2.2 ఉల్లంఘనగా పరిగణించారు. ఈ ఆర్టికల్ అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో క్రికెట్ పరికరాలు, మైదాన పరికరాలు లేదా ఫిట్టింగ్‌లను దుర్వినియోగం చేయకుండా ఉండాలని చెబుతుంది. జరిమానాతో పాటు బాబర్ అజామ్ క్రమశిక్షణ రికార్డులో ఒక డీమెరిట్ పాయింట్ కూడా యాడ్ చేశారు. గత 24 నెలల కాలంలో బాబర్ అజామ్‌కు ఇది మొదటి తప్పిదం. మైదానంలో ఉన్న అంపైర్లు, థర్డ్ అంపైర్, ఫోర్త్ అంపైర్ ఈ ఆరోపణలను నమోదు చేశారు. ఆ తర్వాత ఐసీసీ ఇంటర్నేషనల్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీ అయిన అలీ నఖ్వీ జరిమానాను ప్రతిపాదించారు. బాబర్ అజామ్ తన తప్పును అంగీకరించడంతో, ఎలాంటి అధికారిక విచారణ అవసరం లేకుండానే జరిమానాను ఆమోదించారు. ఈ మూడో వన్డే మ్యాచ్‌లో పాకిస్తాన్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రీలంక జట్టు 45.2 ఓవర్లలో కేవలం 211 పరుగులకే ఆలౌట్ అయింది. సదీరా సమరవిక్రమ 48 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లలో మహమ్మద్ వసీం జూనియర్ 3 వికెట్లు తీశాడు. పాకిస్తాన్ 44.4 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించి గెలిచింది. పాకిస్తాన్ తరఫున ఫఖర్ జమాన్ 55 పరుగులు, మహమ్మద్ రిజ్వాన్ 61 పరుగులు, హుస్సేన్ తలత్ అజేయంగా 42 పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్ జెఫ్రీ వాండర్సే 3 వికెట్లు పడగొట్టాడు.

# రెండో టెస్ట్ కోసం ప్యాడ్‌ను తీసేసి ప్రాక్టీస్!



సౌతాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా 30 పరుగుల తేడాతో ఓడిపోయిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత బ్యాట్స్‌మెన్‌లు సౌతాఫ్రికా స్పిన్నర్ల బౌలింగ్‌లో పరుగులు తీయడానికి చాలా కష్టపడ్డారు. ఈ సమస్యను అధిగమించేందుకు భారత జట్టు ఇప్పుడు వినూత్నంగా, చాలా సాహసోపేతమైన ప్రాక్టీస్ విధానాన్ని మొదలుపెట్టింది. ఈ స్పెషల్ ట్రైనింగులో ఆటగాళ్లకు గాయాలయ్యే ప్రమాదం ఉన్నా, దాన్ని లెక్కచేయకుండా బ్యాటర్లు ముమ్మరంగా సాధన చేస్తున్నారు. గువహతిలో నవంబర్ 22 నుంచి జరగబోయే రెండో టెస్టుకు ముందు టీమ్ ఇండియా అనుసరిస్తున్న ఈ గంభీరమైన ప్లాన్ వివరాలు చూద్దాం. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్టులో వైఫల్యం తర్వాత, భారత బ్యాటర్లు ప్రత్యేకంగా స్పిన్నర్లను ఎదుర్కోవడానికి ఒక వినూత్న వ్యూహాన్ని అనుసరించారు. బ్యాట్స్‌మెన్‌లు ఒక ప్యాడ్‌ను తీసేసి (ముందు కాలుకు ఉండే ప్యాడ్) సుమారు మూడు గంటల పాటు స్పిన్నర్ల బౌలింగ్‌ను ఎదుర్కొని ప్రాక్టీస్ చేశారు. ముందు కాలుకు ప్యాడ్ లేకుండా బ్యాటింగ్ చేయడం అంటే, బంతి కాలికి లేదా ఇతర భాగాలకు తగిలితే గాయమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇది ఒక పాత పద్ధతి. దీని ద్వారా బ్యాట్స్‌మెన్‌లు బంతిని కేవలం తమ ముందు ప్యాడ్‌తో అడ్డుకోవడానికి ప్రయత్నించకుండా, బ్యాట్‌ను మాత్రమే ఉపయోగించి ఆడటానికి అలవాటు పడతారు. భారత లెఫ్ట్ హ్యాండర్లలో బ్యాక్ ఫుట్‌పైకి వెళ్లి ఆడే ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాక్టీస్ వారికి స్పిన్నర్ల బౌలింగ్‌ను ముందుకు వచ్చి ఆడటానికి, ప్యాడ్‌ను కాకుండా బ్యాట్‌ను ఎక్కువగా ఉపయోగించడానికి సహాయపడుతుంది. సోమవారం జరిగిన ఐచ్ఛిక ప్రాక్టీస్ సెషన్‌కు సీనియర్ సభ్యుల్లో రవీంద్ర జడేజా సహా కేవలం ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే హాజరయ్యారు. లెఫ్ట్ హ్యాండర్ సాయి సుదర్శన్ ముందు కాలుకు ప్యాడ్ లేకుండా దాదాపు మూడు గంటల పాటు సాధన చేశాడు. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ గాయం కారణంగా రెండో టెస్ట్‌కు దూరమయ్యే అవకాశం ఉండటంతో, సుదర్శన్ అతని స్థానాన్ని భర్తీ చేసే ఛాన్స్ ఉంది. మొదటి టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడి, ఆశించిన స్థాయిలో రాణించని ధ్రువ్ జురెల్ కూడా సుదర్శన్ లాగే ఒక ప్యాడ్ తీసి ప్రాక్టీస్ చేశాడు. గువహతి టెస్ట్‌లో కూడా టీమ్ మేనేజ్‌మెంట్ అతన్ని అదే పాత్రలో కొనసాగించే అవకాశం ఉంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, బ్యాటింగ్ కోచ్ సీతాంశు కోటక్ దగ్గరుండి సుదర్శన్ ప్రాక్టీస్‌ను పర్యవేక్షించారు. బ్రేక్ సమయంలో గంభీర్ వారిద్దరితో ఎక్కువ సమయం మాట్లాడటం కనిపించింది. స్పిన్నర్లకు వ్యతిరేకంగా ధైర్యంగా ఆడినప్పటికీ, ఈ ఇద్దరు బ్యాటర్లు పేస్ బౌలర్లను ఎదుర్కోవడంలో మాత్రం కొద్దిగా ఇబ్బంది పడ్డారు. పేస్ బౌలర్ల ముందు సుదర్శన్, జురెల్ అప్పుడప్పుడు ఇబ్బంది పడ్డారు. నెట్ బౌలర్ల స్వింగ్ బంతులకు కూడా వారి బ్యాట్‌కు ఎడ్జ్ తగలడం గమనించవచ్చు. గిల్ రెండో టెస్ట్ ఆడటం దాదాపు అసాధ్యం కావడంతో, యువ ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డిని సౌత్ ఆఫ్రికా ఎ తో జరుగుతున్న ఇండియా ఎ సిరీస్ నుంచి వెనక్కి పిలిపించి, కోల్‌కతాకు తీసుకువచ్చారు. అయితే, అతను ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు.

# టెస్ట్ క్రికెట్‌ను ఖూనీ చేస్తున్నారు

**● మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్**



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఎదుర్కొన్న పరాజయంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ర్యాంక్ టర్నర్లను తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారని జట్టు యాజమాన్యంపై మండిపడ్డారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు. దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు. ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్లు ఏ మాత్రం ఎదగరని హర్భజన్ అభిప్రాయపడ్డారు. మీరు గానుగెద్దులా ఒకేచోట తిరుగుతున్నారే తప్ప ముందుకు వెళ్లడం లేదని భజ్జీ మండిపడ్డారు. బ్యాటర్లకు పరుగులు ఎలా చేయాలో కూడా తెలియని విధంగా పిచ్‌లను తయారుచేస్తున్నారని అన్నారు. నైపుణ్యంతో కాకుండా పిచ్ వల్లే వికెట్లు పడుతుంటే.. సమర్థుడైన బౌలర్‌కు, బ్యాటర్‌కు తేడా ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. తొలి టెస్టులో రెండో రోజే 15 వికెట్లు పడటం, మూడో రోజు రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# గంభీర్ వల్లే టీమిండియాకు ఓటమి

**● టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్**



సౌతాఫ్రికాతో తొలి టెస్ట్‌లో టీమిండియాకు ఎదురైన ఓటమి నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా విజయాలు అందుకోలేకపోతుందని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు మండిపడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి టీమిండియా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ చేరాడు. నేరుగా గంభీర్‌పై విమర్శలు చేయకపోయినా.. టీమిండియా మేనేజ్‌మెంట్ కారణంగానే ఘోర పరాజయాలను ఎదుర్కొంటుందని అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా జట్టు వాతావరణం దెబ్బతిన్నదని, టీమ్‌లో ఒక్క ప్లేయర్ కూడా స్వేచ్ఛగా ఆడలేకపోతున్నారని ఆరోపించాడు. జట్టులో పదే పదే మార్పులు చేయడంతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుందని తెలిపాడు. ఏ ఒక్క ప్లేయర్‌కు కూడా టీమ్ మేనేజ్‌మెంట్ నుంచి మద్దతు లభించడం లేదన్నాడు.'జట్టులో ఎవరు ఆడినా.. వారికి టీమ్ మేనేజ్‌మెంట్ మద్దతు ఉందనే భావనలో లేరు. ఒక్కరు కూడా ఆటగాళ్లను వెనకేసుకొని రావడం లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు భయంతో ఉన్నారు. జట్టులో చోటు ఉంటుందో లేదోననే భయంతోనే ఆడుతున్నారు. ఒక్కరు కూడా స్వేచ్ఛగా ఆడటం లేదు. సర్ఫరాజ్ ఖాన్ సెంచరీ చేసిన తర్వాత కూడా జట్టులో అతని చోటు ఖరారు కాలేదు. సెంచరీ తర్వాత అతను తిరిగి జట్టులోకి కూడా రాలేకపోయాడు. సాయి సుదర్శన్ 87 పరుగులు చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్ ఆడలేదు. జట్టు అంతా గందరగోళంలో ఉంది.'అని తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మహమ్మద్ కైఫ్ చెప్పుకొచ్చాడు. ఆటగాళ్లకు వరుసగా అవకాశాలు ఇచ్చి, వెన్ను తట్టి ప్రోత్సహించాలని కైఫ్ సూచించాడు. అప్పుడే ఆటగాళ్లు ఎలాంటి బెరుకు లేకుండా స్వేచ్ఛగా ఆడగలరని అభిప్రాయపడ్డాడు. ఇలా చేస్తేనే టీమిండియాకు ఆశించిన ఫలితాలు దక్కుతాయని చెప్పాడు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. పూర్తిగా బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌ను సిద్ధం చేయడంతో భారత బ్యాటర్లు తడబడ్డారు. ఈ తరహా పిచ్‌ను తానే తయారు చేయించానని గంభీర్ అంగీకరించాడు. దాంతో అతనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## 'వారణాసి' టైటిల్‌పై వివాదం..
# ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు

దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం టైటిల్‌పై వివాదం చెలరేగింది. ఇటీవలే 'గ్లోబ్ ట్రాటర్' పేరుతో భారీ ఈవెంట్ నిర్వహించి, ఈ చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్‌ను ప్రకటించారు. అయితే, ఈ టైటిల్ తమదేనంటూ ఓ చిన్న సినిమా నిర్మాత ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే, సి.హెచ్. సుబ్బారెడ్డి దర్శకత్వంలో రామబ్రహ్మ హనుమ క్రియేషన్స్ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమాకు 'వారణాసి' అనే టైటిల్‌ను తాము ముందుగానే ఫిలిం ఛాంబర్‌లో రిజిస్టర్ చేయించామని, ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయని నిర్మాత విజయ్ కె. తెలిపారు. తమ అనుమతి లేకుండా రాజమౌళి తమ టైటిల్‌ను ఎలా ప్రకటిస్తారని ఆయన ప్రశ్నిస్తూ ఛాంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఛాంబర్ జారీ చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని కూడా వారు మీడియాకు విడుదల చేశారు.




# విశాఖలో అఖండ-2 జాజికాయ పాట విడుదల






ఇటీవల 'అఖండ 2' టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. బాలకృష్ణ హీరోగా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న చిత్రమిది. సంయుక్త హీరోయిన్. ఈ సినిమా డిసెంబరు 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖలోని జగదాంబ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'జాజికాయ' అంటూ సాగే హుషారైన గీతాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. మన సత్తా ఏంటో మొన్న చూపించాం ఇంట గెలిచి.. అక్కడ రచ్చ రచ్చ చేశాం. ఆ ప్రేక్షకులు పాటను ఆదరించారు. ఇప్పుడు రెండో పాటను ఇక్కడ విడుదల చేశాం. విశాఖ వీధుల్లో నేనెన్నో సినిమాల్లో నటించా. కొవిడ్ నేపథ్యంలో ప్రేక్షకులు థియేటర్లకు వస్తారా, లేదా? అన్న సంశయంలో ఉన్నప్పుడు విడుదలైన తొలి సినిమా 'అఖండ'. అది ఘన విజయం సాధించి, మరికొన్ని చిత్రాల విడుదలకు స్ఫూర్తినిచ్చింది. 'అఖండ 2'తో త్వరలో మీ ముందుకు రాబోతున్నాం. 'జాజికాయ' ఐటెమ్ సాంగ్ కాదు. ఓ కుటుంబం వేడుకలు చేసుకునే సందర్భంలో వచ్చే గీతమిది. సంయుక్త అద్భుతంగా నటించింది. ఆమె పోషించిన పాత్ర మీ అందరినీ అలరిస్తుంది' అని అన్నారు.బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. విశాఖతో మాకు అవినాభావ సంబంధం ఉంది. ముందుగా లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని, ఈ వేడుకకు వచ్చాం. కొన్ని రోజుల క్రితం.. ముంబయిలోని సిద్ధి వినాయక స్వామి ఆశీస్సులు తీసుకుని, అక్కడ టైటిల్ సాంగ్‌ను విడుదల చేశాం. ఈ చిత్రంలో ఉన్న మాస్ సాంగ్ 'జాజికాయ జాజికాయ'. సినిమాలో పుట్టినరోజు వేడుక సందర్భంగా వచ్చే పాట ఇది. బాలకృష్ణ స్టామినా తెలియాలంటే దీటుగా నటించగలిగే హీరోయిన్ కావాలి. అలాంటి నటే సంయుక్త. 'ఇలాంటి మాస్ సాంగ్‌లో నేనెప్పుడూ నటించలేదు సర్' అని చెప్పింది. నువ్వు చెయ్యగలవు అని చెప్పా.. చేసేసింది' అని పేర్కొన్నారు.




# నటనకు వీడ్కోలు..

## రిటైర్మెంట్ తేదీ ప్రకటించిన నటి తులసి!

ప్రముఖ నటి, ఎన్నో చిత్రాల్లో తల్లి పాత్రలతో మెప్పించిన తులసి తన సినీ ప్రస్థానానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీతో తాను నటన నుంచి వైదొలగుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించారు. ఈ వార్త సినీ వర్గాల్లో, అభిమానుల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.మూడున్నర నెలల వయసులోనే 'జీవన తరంగాలు' చిత్రంతో కెమెరా ముందుకు వచ్చిన తులసి, తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు చెబుతున్నట్లు తెలిపారు. తన తల్లి అలనాటి నటి సావిత్రికి స్నేహితురాలు కావడంతో, ఆ చిత్రంలో ఉయ్యాలలో పసిపాప పాత్రలో ఆమె నటించారు. ఆ తర్వాత నాలుగేళ్ల వయసు నుంచి బాలనటిగా తెలుగు, తమిళం, కన్నడ, భోజ్‌పురి భాషల్లో ఎన్నో చిత్రాలు చేశారు. కొన్ని సినిమాల్లో కథానాయికగా కూడా నటించి గుర్తింపు పొందారు.కన్నడ దర్శకుడు శివమణిని వివాహం చేసుకున్న తర్వాత కొంతకాలం నటనకు విరామం ఇచ్చారు. అనంతరం క్యారెక్టర్ ఆర్టిస్టుగా రీఎంట్రీ ఇచ్చి, తల్లిగా నటించి ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.


గత కొంతకాలంగా సినిమాలను తగ్గించుకున్న ఆమె, సాయిబాబాపై తనకున్న భక్తిని తరచూ చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే, డిసెంబర్ 31న సాయిబాబా దర్శనానికి వెళుతున్నానని, అదే రోజు తన నటన జీవితానికి చివరి రోజని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. దీంతో ఆమె సినీ ప్రయాణం ముగియనుంది.

# సినీ దర్శకుడు రాజమౌళిపై కేసు నమోదు



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి వివాదంలో చిక్కుకున్నారు. హనుమంతుడిని అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ 'రాష్ట్రీయ వానరసేన' అనే సంస్థ ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదును అందజేసింది. 'వారణాసి' సినిమా టైటిల్ లాంచింగ్ కార్యక్రమంలో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని ఆ సంస్థ ఆరోపించింది.ఫిర్యాదులో వానరసేన సభ్యులు పలు అంశాలను ప్రస్తావించారు. "ఇటీవల సినిమాల్లో హిందూ దేవతలను కించపరిచే ధోరణి పెరిగింది. మత విశ్వాసాలను దెబ్బతీయడం చట్టవిరుద్ధం. రాజమౌళిపై కేసు నమోదు చేసి, సమగ్ర విచారణ జరపాలి" అని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో సినీ పరిశ్రమలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వానరసేన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ విషయం బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చ జరుగుతోంది. కొందరు రాజమౌళి వ్యాఖ్యలను తప్పుబడుతుంటే, మరికొందరు ఆయన మాటలను అపార్థం చేసుకున్నారని సమర్థిస్తున్నారు. ఇక 'వారణాసి' చిత్రం రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతుండగా, మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని 2027లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# భాగ్యశ్రీని పొగడ్తలతో ముంచెత్తిన రానా!



ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తాను కీలక పాత్రలో నటించిన 'కాంత' సినిమా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేపై ప్రశంసల వర్షం కురిపించాడు. ఇటీవల భాగ్యశ్రీ తన సోషల్ మీడియా పోస్ట్‌లో రానాను నిజమైన స్నేహితుడని, తన మెంటార్ అని అభివర్ణించింది. ఈ పోస్ట్‌పై రానా స్పందిస్తూ భాగ్యశ్రీ అంకితభావాన్ని, వృత్తిపట్ల ఆమెకున్న నిజాయతీని కొనియాడాడు.ఈ విషయంపై రానా మాట్లాడుతూ "భాగ్యశ్రీ అలా చెప్పడం ఆమె మంచితనం. ఆమె చాలా సిన్సియర్. ఈ సినిమా కోసం బాంబే నుంచి వచ్చిన ఆమె, తమిళం నేర్చుకోవాలని మేము చెప్పగానే ఏకంగా ఆరు నెలల పాటు ఇక్కడే ఉండి భాష నేర్చుకుంది. ఈ రోజుల్లో ఇంతటి అంకితభావం చూడటం చాలా అరుదు. ఆమె నిజాయతీ అసాధారణం" అని పేర్కొన్నాడు. "ప్రారంభంలో మేము కొంచెం కంగారుపడ్డాం. దుల్కర్ సల్మాన్, సముద్రఖని వంటి గొప్ప నటులతో సరిపోయే కొత్త అమ్మాయి కావాలని అనుకున్నాం. కానీ ఆమె నటిస్తేనే అది సాధ్యమవుతుంది. అయితే, టెస్ట్ షూట్ ప్రారంభమైన కొద్ది రోజులకే మా 'కుమారి' పాత్రకు సరైన నటి దొరికిందని మాకు అర్థమైంది" అని రానా వివరించాడు.'కాంత' యూనిట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ భాగ్యశ్రీ పెట్టిన పోస్ట్‌లో "మొదటి రోజు నుంచి నాకు మద్దతుగా నిలిచిన రానాకు ధన్యవాదాలు. మీరు నా ప్రయాణంలో ఒక మెంటార్. మీ మార్గదర్శకత్వం లేకపోతే నేను ఇది చేయగలిగేదాన్ని కాదు" అని పేర్కొంది. 1950ల నాటి మద్రాస్ నేపథ్యంలో సాగే ఈ పీరియాడిక్ డ్రామా థ్రిల్లర్‌ను స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



## "ఆవారా" నవంబర్ 22న థియేటర్స్ లో
## ట్రైలర్ విడుదల చేసిన హీరో ఆకాష్ పూరి..!




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రస్తుతం ఇండస్ట్రీలో రీరిలీజ్ ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే స్టార్ హీరోలతో పాటు.. చిన్న హీరోల సినిమాలు కూడా థియేటర్స్‌లో రీరిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంటున్నాయి. అలాగే కొన్ని సినిమాలు రిలీజ్ సమయంలో కంటే.. రీరిలీజ్‌లో ఎక్కువ వసూళ్లు రాబట్టి అదరహో అనిపిస్తున్నాయి. ఇలా రీరిలీజ్ సినిమాలు ఎంజాయ్ చేస్తున్నా సిని లవర్స్‌కు ఇప్పుడు మరో గుడ్ న్యూస్ అందింది. మ్యూజికల్ హిట్‌గా నిలిచిన 'ఆవారా' చిత్రం రీరిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది.ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేసిన హీరో ఆకాష్ పూరి మంచి మ్యూజికల్ లవ్ స్టోరీ గా మరోసారి విడుదల కాబోతున్నందుకు చిత్ర యూనిట్ అందరికి బెస్ట్ విషెస్ తెలిపారు.కార్తీ,తమన్నా హీరోహీరోయిన్లుగా నటించిన ఈ మూవీకి ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు.2010లో వచ్చిన ఈ మూవీ మ్యూజికల్ బ్లాక్ బస్టర్ అయ్యింది, సాంగ్స్ యూత్‌ను కట్టిపడేసింది.ఇప్పటికీ ఈ సాంగ్స్ వినపడుతూనే ఉంటాయి.బాక్సాఫీస్ వద్ద మ్యూజికల్ హిట్‌గా నిలిచింది ఆవారా.ఈ చిత్రం ఇప్పుడు మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'ది ఎవర్ రిఫ్రెషింగ్ లవ్ స్టోరీ ఆవారా నవంబర్ 22న తిరిగి విడుదలవుతోంది.. మ్యూజికల్ హిట్‌ను మరోసారిఎంజాయ్ చేయండి' అంటూ రిలీజ్ చేసిన పోస్టర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613